www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

శుక్రవారం, 31.05.2024, హైదరాబాద్ | తెలుగు దిన పత్రిక | సంపుటి: 2, సంచిక: 230


## మోడీ మందిర్ జపం

- ఈ ఎన్నికల్లో 421 సార్లు ఈ పదం వాడారు
- పాకిస్తాన్, మైనార్టీలపై ఆరోపణలు
- దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గురించి మాట్లాడలేదు
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**విశాల భారతి, నేషనల్ బ్యూరో:**
ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. ఎన్నికల ప్రసంగాల్లో 'మందిర్' అని 421 సార్లు, 'మోదీ' అని 758 సార్లు ఆయన ప్రస్తావించారని విమర్శించారు. పాకిస్తాన్, మైనారిటీల గురించి 224 సార్లు అన్నారని గుర్తు చేశారు. అయితే ఒక్కసారి కూడా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గురించి మోదీ ప్రస్తావించలేదని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల మిగతా 2లో





## ప్రచారం బంద్

- ముగిసిన ఏడో దశ ఎన్నికల ప్రచార గడువు
- ఇప్పటివరకు ఆరు దశల్లో 486 సీట్లకు పోలింగ్
- రేపు 57 సెగ్మెంట్లకు పోలింగ్
- శనివారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఏడో దశ ఎన్నికల ప్రచార గడువు నేటి సాయంత్రంతో ముగిసింది. తుది దశ కావడంతో వివిధ రాజకీయ పార్టీల నేతలు ముమ్మర ప్రచారం నిర్వహించారు. మొత్తం ఏడు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతంలో 57 లోక్‌సభ నియోజకవర్గాలు జూన్ 1న పోలింగ్ జరగనుంది. ఇప్పటివరకు జరిగిన ఆరు దశల్లో 486 లోక్‌సభ సీట్లకు పోలింగ్ ముగిసింది. ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో 13 చొప్పున, పశ్చిమబెంగాల్‌లో తొమ్మిది, బిహార్‌లో ఎనిమిది, ఒడిశా ఆరు, హిమాచల్ ప్రదేశ్‌లో నాలుగు, ఝార్ఖండ్‌లో మూడు, కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ లోక్‌సభ స్థానానికి శనివారం పోలింగ్ నిర్వహించనున్నారు. వీటితో పాటు ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకూ అదేరోజు ఓటింగ్ జరగనుంది. జూన్ 4 కౌంటింగ్ ఉంటుంది. మునుపటి ఎన్నికలతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి దాదాపు 200లకుపైగా బహిరంగ సభలు, రోడ్ షోలలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ నియోజకవర్గం వారణాసికి కూడా తుది దశలోనే మిగతా 2లో

## తుదిదశకు బల్దియా విస్తరణ

- 7 కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలు విలీనం
- రేవంత్ ప్రభుత్వం తీవ్ర కసరత్తు
- రాజకీయ, అధికార వర్గాల్లో జోరుగా చర్చ
- దాదాపు రెండు కోట్లకు చేరుకోనున్న జనాభా
- ఒకేతీరుగా అన్ని ప్రాంతాల అభివృద్ధి, నిధుల పంపిణీ
- ఢిల్లీ మోడల్ పై ఆఫీసర్ల అధ్యయనం
- హెచ్ఎండీఏ అభివృద్ధికి సర్కారు ప్రణాళికలు
- హైదరాబాద్ తరహాలో అన్ని ప్రాంతాల అభివృద్ధి
- రియల్ ఎస్టేట్ మరింత పుంజుకునే అవకాశం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్ శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం చేసే దిశగా రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మెరుగైన పాలన కోసమంటూ 2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలను కలిపి కొత్తగా 7 కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలను ఏర్పాటు చేసింది. ఎన్నికల నాటికి జీహెచ్ఎంసీలో విలీనం చేస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. దీంతో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల విలీనం అయ్యే అవకాశం ఉందనే చర్చ రాజకీయ, అధికార వర్గాల్లో జోరుగా నడుస్తోంది. ఇప్పటికే గ్రేటర్లో కోటికిపైగా జనాభా ఉండగా.. శివారు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను విలీనం చేస్తే దాదాపు రెండు కోట్ల వరకు జనాభా చేరుకుంటుంది.

### 9 ఏళ్లుగా నయా పైసా ఇయ్యలే

జీహెచ్ఎంసీతో పోలిస్తే శివారు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు ఆర్థికంగా బలంగా ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బల్దియాకు 9 ఏళ్లుగా నయా పైసా ఇవ్వకపోవడంతో అప్పుల పాలైంది. కానీ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తిపన్నులు తదితర వాటి నుంచి వందశాతం కలెక్ట్ మిగతా 2లో

### గ్రేటర్ సిటీ కార్పొరేషన్?

హెచ్ఎండీఏ పరిధిలో 30 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. అన్నింటినీ కలిపి గ్రేటర్ సిటీ కార్పొరేషన్ చేయాలని భావిస్తున్నారు. అయితే అధికారం కేంద్రీకృతం చేయడం వల్ల తలెత్తే సమస్యలను తగ్గించేందుకు.. తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ సిటీగా నాలుగు కార్పొరేషన్లుగా చేయాలనే ఆలోచనలు సైతం ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలో రెండేళ్ల క్రితం అక్కడున్న మూడు మున్సిపల్ కార్పొరేషన్లను ఒకే కార్పొరేషన్‌గా విలీనం చేశారు. అక్కడ జరిగిన విలీనం తీరు, అందుకు అనుసరించిన విధానాలను తెలుసుకోమని అధికారులను సీఎం పురమాయించినట్లు తెలుస్తోంది.

### కేసీఆర్ ప్రభుత్వం విఫలం

హెచ్ఎండీఏ పరిధి మొత్తం ఒకేతీరుగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా భావిస్తున్నారు. ఆ పరిధిలో ఉన్న 7 కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీల అభివృద్ధి ఒకేతీరుగా జరగడం లేదని సీఎం అభిప్రాయం ఉంది. ఆ స్థానిక సంస్థలను గ్రేటర్‌లో విలీనం చేయడం వల్ల, నిధుల పంపిణీలో వివక్ష ఉండదని, హైదరాబాద్ తరహాలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరుగుతాయని అభిప్రాయానికి వచ్చారు. ప్రస్తుతం శివారులో కొన్ని డివిజన్లలో లక్ష మందికిపైగా ఉండగా, కొన్ని డివిజన్లలో కేవలం 30 వేల మంది మాత్రమే ఉన్నారు. దీంతో మౌలిక వసతుల కల్పనకు కేటాయించే నిధులు, గ్రాంట్లను ఒకే తీరుగా జరగడం లేదు. అన్ని డివిజన్లలో సమాన జనాభా ఉండేవిధంగా విభజిస్తే సమాన న్యాయం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

## అంబరాన్నంటేలా దశాబ్ది వేడుకలు

- పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులు
- 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ
- ఉదయం, సాయంత్రం వేడుకలు
- జయజయహే తెలంగాణకు ఆమోదం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జూన్ 2న ఉదయం 9.30గంటలకు గన్‌పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పెరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం మిగతా 2లో



## అధికార చిహ్నానికి తుదిరూపం రాలే

- ఇంకా చర్చలు జరుగుతున్నాయి
- తెలంగాణ తల్లి విగ్రహంపై కూడా నిర్ణయం తీసుకోలే
- సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జయ జయహే తెలంగాణ గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు మిగతా 2లో

## రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- జూన్ 2న ఆవిష్కరణ
- సచివాలయంలో కీలక సమావేశం

వివరాలు 2లో

## జూన్ 2 వేడుకలకు కేసీఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం

- గులాబీ బాస్ కు సీఎం రేవంత్ లేఖ
- పరేడ్ గ్రౌండ్స్ లో అట్టహాసంగా వేడుకలు

వివరాలు 2లో

## అవతరణ వేడుకలకు సోనియా రాక

వివరాలు 3లో

## ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తారా?

- రాజముద్రను మార్చడం సరికాదు
- చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమే
- ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలి లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంభిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత మిగతా 2లో



విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే

## పీడీ యాక్టు కేసులు నమోదు

- గతేడాది కన్నా ఎక్కువ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటాయి
- సీఎస్ శాంత కుమారి హెచ్చరిక

వివరాలు 2లో

## అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై ఈడీకి నోటీసులు

వివరాలు 2లో

## కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోదీ

### భగవతి అమ్మన్ ఆలయంలో పూజలు • ప్రధాని మోదీ పగలు, రాత్రి ధ్యానం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :**
చివరిదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ కన్యాకుమారి చేరుకున్నారు. అనంతరం ప్రధాని భగవతి అమ్మన్ ఆలయంలో పూజలు చేశారు. భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. ధోతీని ధరించి, తెల్లని శాలువను కప్పుకున్న ప్రధాని ఆలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత వివేకానంద మెమోరియల్‌లోని ధ్యాన్ మండపం వద్ద ధ్యానం చేయనున్నారు. స్వామి వివేకానంద ధ్యానం చేసిన ప్రదేశంలోనే ప్రధాని మోదీ పగలు, రాత్రి ధ్యానం చేయనున్నారు. అనేక దశాబ్దాల క్రితం. ఈ ప్రదేశంలో పార్వతీదేవి ఒంటికాలిపై నిలబడి తపస్సు చేసిందని ప్రతీతి.ఇదిలా ఉండగా.. ఎన్నికల ప్రచారం అనంతరం ప్రధాని ఆధ్యాత్మిక యాత్రలు చేస్తున్న విషయం తెలిసిందే. ఐదేళ్ల కిందట 2019లో ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే కేదార్‌నాథ్ సందర్శించారు. 2014లో ఆయన మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ మహరాజ్‌కు సంబంధించిన ప్రతాప్‌గఢ్‌కు వెళ్లారు. ప్రధాని ఈసారి కన్యాకుమారిని ఎంచుకున్నారు. ఈ నిర్ణయం వెనుక సాంస్కృతిక ప్రాముఖ్యత ఉంది. దశాబ్దాల కిందట స్వామి వివేకానంద భారతమాత దర్శనం పొందిన ప్రదేశం కన్యాకుమారి. ఈ ప్రాంతం స్వామి వివేకానంద జీవితంపై ఎంతో ప్రభావం చూపింది. గౌతమ బుద్ధుని జీవితంలో సారనాథ్ ఎంత ముఖ్యమైనదో..స్వామి వివేకానంద జీవితంలో రాక్ మెమోరియల్ సైతం ప్రత్యేకమైంది. మిగతా 2లో



# మోడీ మందిర్ జపం

మొదటిపేజీ తరువాయి

చివరి విడత ప్రచారం గురువారం సాయంత్రంతో ముగిసింది. దీనికి ముందు మీడియాతో మల్లి కార్జున్ ఖర్గే మాట్లాడారు. 'బీజేపీ, ప్రధాని మోదీ ప్రచారాన్ని పరిశీలిస్తే గత 15 రోజుల్లో కాంగ్రెస్ గురించి 232 సార్లు ఆయన ప్రస్తావించారు. తన సొంత పేరు మోదీని 758 సార్లు ప్రస్తావించగా, 573 సార్లు భారత కూటమి, ప్రతిపక్ష పార్టీల గురించి మాట్లాడారు. కానీ ఒక్కసారి కూడా ధరల పెరుగుదల, నిరుద్యోగం గురించి మాట్లాడలేదు. ముఖ్యమైన విషయాలను పక్కనబెట్టి ప్రచారంలో తన గురించి మాత్రమే ఆయన మాట్లాడారని దీని ద్వారా తెలుస్తోంది' అని విమర్శించారు. కాగా, గాంధీజీ అహింసా రాజకీయాలను ఆచరించారు తప్ప ద్వేషాన్ని కాదని ఖర్గే అన్నారు. అయితే మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని విమర్శించారు. కులం, మతం పేరుతో ప్రచారాన్ని ఎన్నికల నిఘా సంస్థ నిషేధించినప్పటికీ ఈసీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రజల మధ్య విభజన సృష్టించేలా మాట్లాడిన ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఈసీ వ్యవహరించకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. జూన్ 4 నాటి ఫలితాల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ తర్వాత బీజేపీ నేతలు తీరిగ్గా గాంధీ పుస్తకాలు చదివి ఆ మహాత్ముడి గురించి తెలుసుకోవచ్చని ఎద్దేవా చేశారు.

# తుదిదశకు బల్దియా విస్తరణ

మొదటిపేజీ తరువాయి

అవుతుండటంతో మిగులు బడ్జెట్తో ఉన్నాయి. ఇప్పుడు బల్దియాలో విలీనం చేస్తే ఈ ఆదాయం అంతా జీహెచ్ఎంసీకే పోతుందన్న అనుమానాలు ఉన్నాయి. అయితే, విలీనంపై సర్కార్దే తుది నిర్ణయంగా భావిస్తున్నారు. విలీనానికి ముందు స్థానిక ప్రజల నుంచి ప్రజాభిప్రాయం తీసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు జీహెచ్ ఎంసీలో విలీనం చేయడమే మంచిదనే అభిప్రాయాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

### 7 కార్పొరేషన్లు కీలకం

సిటీ శివారులో బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ పేట్, మీర్ పేట్.. 7 కార్పొరేషన్లు ఉండగా, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్కేసర్, తూంకుంట, కొంపల్లి, దుండిగల్, శంషాబాద్, తుర్కయాంజల్, మణికొండ, నార్సింగి, ఆదిబట్ల, తుక్కుగూడ, బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్, పోచంపల్లి, ఇబ్రహీంపట్నం, జల్ పల్లి, పెద్ద అంబర్ పేట్, మేడ్చల్.. 30మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇవన్నీ 2019కు ముందు ఇందులో చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలుగా ఉండేవి.

### ఒకేతీరుగా డెవలప్

ఇదిలా ఉండగా, జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. అందుకోసం శివారులోని స్థానిక సంస్థలను గ్రేటర్లో విలీనం చేసే యోచనలో ఉన్నది. దీంతో శివారులోని అన్ని ప్రాంతాల అభివృద్ధి, నిధుల పంపిణీ ఒకేతీరుగా ఉంటుందని భావిస్తున్నది. ఇటీవల మున్సిపల్ శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో గ్రేటర్ విలీనంపై సమీక్షించినట్లు తెలుస్తోంది. సిటీ మొత్తం ఒకేతీరుగా డెవలప్ కావాలంటే శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను గ్రేటర్లో విలీనం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

### స్పెషలాఫీసర్ల నియామకం

స్థానిక సంస్థల పదవీ కాలం పూర్తయిన వెంటనే వాటికి స్పెషలాఫీసర్లను నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అన్నింటి పదవీకాలం ముగిసిన తర్వాతే విలీన ప్రక్రియను ప్రారంభించాలని సీఎం ఆదేశించినట్టు తెలిసింది. దీంతో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తవని భావిస్తున్నారు. జీహెచ్ఎంసీ పాలక వర్గం పదవీకాలం మరో ఏడాదిన్నర ఉంది. శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీ పాలకవర్గాల మరో రెండేళ్ల పాటు ఉంది. అన్నింటికి కలిపి ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

### భారీగా నిధుల ప్రవాహం

గ్రేటర్లో బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపాలిటీలను విలీనం చేయనున్నారు. వీటితో పాటు 30 మున్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. వాటన్నింటిని గ్రేటర్ లో కలుపనున్నారు. గ్రేటర్ హైదరాబాద్లో విలీనం చేస్తే మున్సిపాలిటీలకు నిధులు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఈ మూడు మున్సిపాలిటీలకు హెచ్ఎండీఏ ద్వారా భారీగా నిధులు సమకూరుతున్నాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్కు భారీ బడ్జెట్ ఉంటుంది. శివారు ప్రాంతాల్లోని మున్సిపాలిటీల్లో రోడ్లు, డ్రైనేజీలు, వసతుల కల్పన కోసం పెద్ద మొత్తంగా నిధులు వెచ్చించే ఆస్కారం ఉంది. విలీనం ఒకవిధంగా అభివృద్ధి చేసేందుకు ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నది.

### భూముల రేట్లకు రెక్కలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత భూముల రేట్లు భారీగా పెరిగాయి. ఎవరూ ఊహించనంత స్థాయికి చేరాయి. దాంతో రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉన్నారు. భువనగిరి పట్టణంలో సగటున ఎకరం రూ.4కోట్ల వరకు పలుకుతున్నది. జాతీయ రహదారి ఉండటంతో చౌటుప్పల్లోనూ మంచి రేట్లు ఉన్నాయి. ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్లో కలిపితే భూముల ధరలు మరింత పెరుగుతాయని, తద్వారా హైదరాబాద్ ఖ్యాతిని పెంచేందుకు రేవంత్ సర్కారు ప్రణాళికలు వేస్తుంది. రియల్ ఎస్టేట్ మరింత పుంజుకునే అవకాశం ఉంది. భౌగోళికంగానూ నగరం మొత్తం డెవలప్ అవుతుందని కాంగ్రెస్ సర్కారు భావిస్తున్నట్లు సమాచారం.

# అంబరాన్నంటేలా దశాబ్ది వేడుకలు

మొదటిపేజీ తరువాయి

సోనియా గాంధీ ప్రసంగం, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్ 2వ తేదీ సాయంత్రం ట్యాంక్ బండ్పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు సీఎం ట్యాంక్ బండ్కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్బండ్పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ ఫ్లాగ్వాక్జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్వర్షన్ (13.30 నిమిషాల) గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి శ్రీ అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

### జయజయహే తెలంగాణకు ఆమోదం

జయ జయహే తెలంగాణ గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అదే వేడుకల్లో జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. రాష్ట్ర గీతంపై సచివాలయంలో గురువారం సాయంత్రం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కవి అందెశ్రీ, మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, కాంగ్రెస్ మిత్ర పక్ష నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. కేబినెట్లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించామని.. అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని కూడా నిర్ణయించామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

# జూన్ 2 వేడుకలకు కేసీఆర్కు ప్రత్యేక ఆహ్వానం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణలో జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ సన్నాహాలు చేస్తోంది. అందులోనూ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్లాన్ చేస్తోంది. ఈ వేడుకల కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిన రేవంత్ సర్కార్.. అదే రోజున రాష్ట్ర అధికారిక గీతంగా జయ జయహే తెలంగాణ పాటను ప్రకటించేందుకు సరికొత్తగా స్వరపరుచుతోంది. కాగా.. సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించడానికి ఏర్పాట్లు వడివడిగా సాగుతున్నాయి. అయితే.. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఉద్యమకారులతో సహా రాష్ట్రంలోని ప్రముఖులకు ప్రభుత్వం ఆహ్వానం పంపిస్తోంది. ఈ క్రమంలోనే.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు మాజీ సీఎం కేసీఆర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని కేసీఆర్ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ మేరకు కేసీఆర్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. కేసీఆర్ను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించాలని ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్కు, డైరెక్టర్ అరవింద్ సింగ్కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాలని కేసీఆర్కు పంపే ఆహ్వానంలో పేర్కొన్నారు. సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు సంబురాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పై ప్రత్యేకంగా తెలంగాణ వంటకాలు, వస్తువుల స్టాల్స్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

# ప్రచారం బంద్

మొదటిపేజీ తరువాయి

పోలింగ్ జరగనుంది.

### అదే రోజు ఎగ్జిట్ పోల్స్

తుది విడత పోలింగ్ శనివారంతో ముగియనుండడంతో అదే రోజు సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడనున్నాయి. లోక్సభతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించి ప్రముఖ మీడియా/ప్రైవేటు సంస్థలు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఈ అంచనాలను వెలువరించనున్నాయి. తుది ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. దేశంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మూడోసారి అధికారం చేపడుతుందా? అంచనాలను తలకిందులు చేస్తూ ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా? అనేది ఆ రోజు తేలుతుంది.

# అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్పై ఈడీకి నోటీసులు


విశాలభారతి,నేషనల్ బ్యూరో:



ఢిల్లీ లిక్క పాలసీ కేసులో బెయిల్ కోరుతూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం విచారణకు స్వీకరించింది. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్కు నోటీసులు జారీ చేసింది. బెయిల్పై స్పందన కోర్టు విచారణను జూన్ ఒకటో తేదీకి వాయిదా వేసింది. సీఎం అరవింద్ కేజ్రీవాల్కు లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కోర్టు మధ్యంతర బెయిల్ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. మధ్యంతర బెయిల్ గడువు జూన్ ఒకటితో ముగియనున్నది. ఆయనను కోర్టు జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అయితే, వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ఆయన రెగ్యులర్ బెయిల్తో పాటు ఏడువారాల పాటు మధ్యంతర బెయిల్ను కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజా విచారణకు స్వీకరించారు. అయితే, మధ్యంతర బెయిల్ను పొడిగించాలని ఆయన సుప్రీంకోర్టు ఆశ్రయించారు. అత్యవసరంగా పిటిషన్ను విచారించాలని కోరగా.. ఇందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ క్రమంలో ఆయన రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. ఆకస్మికంగా బరువు తగ్గడంతో పాటు కీటోన్ స్థాయిలు అధికంగా ఉన్నందున పీఈటీసీటీ స్కాన్తో పాటు పలు వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ను కోరారు. .

# కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోదీ

మొదటిపేజీ తరువాయి



దేశమంతా తిరుగుతూ కన్యాకుమారి చేరుకున్న స్వామి వివేకానంద ఇక్కడ మూడు రోజుల ధ్యానం చేశారు. ఇక్కడ శిలపైనే ఆయనకు జ్ఞానోదయం జరిగిందని ప్రతీతి. ఈ ప్రదేశంలో పార్వతీ దేవి శివుడి కోసం ఎదురుచూస్తూ ఒంటికాలిపై నిలబడి తపస్సు చేసిందని చెబుతారు. భౌగోళికంగా ఈ ప్రాంతం దక్షిణాన చివరిది. హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం, అరేబియా సముద్రం కలిసే ప్రదేశం కూడా. ఇదిలా ఉండగా.. 543 లోక్సభ స్థానాలకు ఏప్రిల్ 19 నుంచి ఎన్నికలు ప్రారంభమయ్యాయి. ఏడు దశల్లో జరిగే ఎన్నికలకు చివరిగా జూన్ ఒకటిన పోలింగ్ జరుగనున్నది. ఓట్లను జూన్ 4న లెక్కించనున్నారు.

# అధికార చిహ్నానికి తుదిరూపం రాలే

మొదటిపేజీ తరువాయి

పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అదే వేడుకల్లో జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. రాష్ట్ర గీతంపై సచివాలయంలో గురువారం సాయంత్రం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కవి అందెశ్రీ, మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, కాంగ్రెస్ మిత్ర పక్ష నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. కేబినెట్లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించామని.. అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని కూడా నిర్ణయించామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

# ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తారా?

మొదటిపేజీ తరువాయి

అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రగతిని కనిపించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ పేరు కనిపించకుండా మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోగోలో చార్మినార్ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదని చెప్పారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన.. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోషపడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపోలేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు

# గతంకంటే మెరుగ్గా వినియోగదారులకు విద్యుత్ సరఫరా

## దక్షిణ డిస్కం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



గతంతో పోల్చుకుంటే టీజీఎస్పీడీసీఎల్ వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ వెల్లడించింది. విద్యుత్ అంతరాయాలు, అంతరాయం సమయాల్లో గణనీయమైన క్షీణతను నమోదు చేసిందని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. గతేడాది జనవరి నుంచి మే నెల వరకు ఉన్న అంతరాయాలు ఈ ఏడాది జనవరి నుంచి మే నెల వరకు ఉన్న అంతరాయాలతో పోల్చుకుంటే 33 కేవీ ఫీడర్ స్థాయిలో 43.5 శాతం క్షీణతను నమోదు చేశాయని సంస్థ వెల్లడించింది. నెలలో సరాసరిగా ఒక 33 కేవీ ఫీడర్ పరిధిలో గతంలో 47.3 నిమిషాల అంతరాయం ఉండగా ప్రస్తుతం 26.7 నిమిషాలుగా ఉన్నది అని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ పేర్కొన్నారు. అదేవిధంగా ఒక 11 కేవీ ఫీడర్ పరిధిలో గతంలో 17.16 నిమిషాల అంతరాయం ఉండగా, ప్రస్తుతం 13.31 నిమిషాలుగా ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఒక 1.80 కోట్ల వినియోగదారులుండగా, వాటిలో ఒక 1.14 కోట్ల వినియోగదారులకు, అంటే దాదాపు 63.33 శాతం వినియోగదారులకు దక్షిణ డిస్కం ద్వారా విద్యుత్ సరఫరా అందజేస్తున్నామన్నారు. అందుకే విద్యుత్ సరఫరాకు అంతరాయం : ప్రస్తుతం దక్షిణ డిస్కంలో 11 కేవీ ఫీడర్లు 8,546 వరకు, 33 కేవీ ఫీడర్లు 1,422 వరకు ఉన్నాయి. వీటితో పాటు 2.48 లక్షల కిలోమీటర్ల ఎల్టీ లైన్లు, 1.17 లక్షల కిలోమీటర్ల 11 కేవీ లైన్లు, 16,000 కిలోమీటర్ల 33 కేవీ లైన్లు ఉన్నాయి. భారీవర్షాలు, గాలులు ఏర్పడినప్పుడు చెట్లు, వాటి కొమ్మలు విద్యుత్ స్తంభాలపై కూలడం వలన, ఎల్టీ లైన్లపై చెట్ల కొమ్మలు పడటం, బ్యానెర్లు, ఫ్లెక్సీ వంటి ఇతర వస్తువులు లైన్లపై పడటం వల్ల కొన్ని సందర్భాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన అంటున్నారు. ప్రతి ఏడాది నిర్వహించే నిర్వహణ, మరమ్మతు పనులను సమర్థవంతంగా నిర్వహించడం, తరచుగా అంతరాయాలు రికార్డు అవుతున్న ఫీడర్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం వలన ఈ అంతరాయాలను తగ్గిస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ వెల్లడించారు. దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ, విద్యుత్ అంతరాయాలు, ట్రిప్పింగ్లు ఏర్పడటానికి గల మూలకారణాలపై ఒక అధ్యయనాన్ని చేపట్టిందన్నారు. దాని ఆధారంగా 33 కేవీ, 11 కేవీ స్థంబాల ఛానెల్, ఆర్మ్లో వినియోగించే మెటల్లో చేయాల్సిన మార్పులు, ట్రాన్స్ఫార్మర్ ఏబీ స్విచ్ల వద్ద తరచూ జంపర్ కట్ వలన అంతరాయాలు కలగకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. హెచ్జీఫ్యూజ్, డీటీఆర్ స్ట్రక్చర్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం నిర్వహిస్తుందని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు.

# రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా 'జయజయహే తెలంగాణ'ను ఆమోదించిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం "జయ జయహే తెలంగాణ" గీతాన్ని తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా ఆమోదించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆవిర్భవదినం జూన్ 2వ తేదీన నిర్వహించే దశాబ్ది ముగింపు వేడుకల సందర్భంగా "జయ జయహే తెలంగాణ" గీతాన్ని జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో పాల్గొన్నారు.

# విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే పీడీ యాక్టు కేసులు నమోదు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

విత్తనాల బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కింద కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్లతో సీఎస్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానాకాలం సీజన్కు గతేడాది కన్నా ఎక్కువ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ తెలిపారు. విత్తనాల పంపిణీపై ఆందోళన చెందవద్దని రైతులకు ఆమె విజ్ఞప్తి చేశారు. అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్, జీలుగ విత్తనాలు సరిపడా ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విత్తన గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని కలెక్టర్లను ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాలవద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. జూన్ నెలాఖరు వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున కలెక్టర్లు ప్రతీ రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు ఆకస్మిక తనిఖీలు చేసి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించాలని సీఎస్ ఆదేశించారు. విత్తనాల లభ్యతపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు.

# పట్నంలో పచ్చని పొదరిల్లు

- విసూత్న రీతిలో ఆర్గానో ఏకో ఫ్రెండ్లీ గృహ సముదాయాలు
- నగరంలో విస్తరిస్తున్న ఆర్గానో సంస్థ గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులు
- కాంక్రీట్ జంగిల్‌కు దూరంగా, ప్రకృతిని ఆస్వాదించే వినూత్న పొదరిల్లు

**విశాలభారతి, హైదరాబాద్ :**
రియల్ ఎస్టేట్ అంటే నాలుగు గోడలు కట్టి, అందులో మూడు రూములు వేసి, ఒక వంట గదితో కప్పి ఉంచేది కాదు. మనం ఇల్లు కట్టుకున్నట్టుగానే మనతోపాటు, చెట్టు, పుట్ట, పురుగు, పిట్ట, పాడి, పంట కలిసి ఉన్నప్పుడే చక్కని పొదరిల్లు అవుతుంది. అలాంటి ఇంటిలో నివాసం ఉన్నప్పుడే జీవన ప్రమాణాలు పెరగడంతోపాటు, ప్రకృతి ఒడిలో జీవించే అవకాశం ఏర్పడుతుంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో... జనాభాకు తగినట్లుగా పచ్చగా కనిపించే పరిసరాలు క్రమంగా తరిగిపోతు, కాంక్రీట్ జంగిల్ పెరుగుతోంది. ఇంకా చాలదు అన్నట్టుగా ఆకాశాన్నంటే స్థాయిలో భవనాలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. ప్రైమ్ లోకేషన్, పాష్ కల్చర్ అంటూ హైరైజ్ ఇండ్లలోకి జనాలు దూరిపోతున్నారు. అలా పర్యావరణంతో ఎలాంటి అనుబంధం లేని ఇంటినే కలల సౌధాలుగా చేసుకుని జీవిస్తున్నారు. బిల్డర్లు కూడా ఇదే అసలైన వ్యాపారం అన్నట్లుగా ఆధునిక పోకడలతో భవనాలు, ప్రాజెక్టులను నిర్మిస్తున్నారే తప్పా... కాంక్రీట్ నగరానికి దూరంగా జనాలను తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్రైమ్ లోకేషన్, వరల్డ్ క్లాస్ ఎమినిటీస్, లగ్జరీ లివింగ్ ప్రాజెక్టు పేరిట కాంక్రీట్ భవనాలతో వ్యాపారం చేస్తున్నారు. కానీ అందుకు భిన్నంగా సుస్థిరమైన జీవనాన్ని అందించేలా, ప్రకృతి మూలాలను తాకుతూ.. పర్యావరణహితమైన రెసిడెన్షియల్ ప్రాజెక్టులను హైదరాబాద్ కేంద్రంగా ఓ నిర్మాణ సంస్థ చేపడుతుంది. సిటీకి దూరంగా ఉంటూ.... కో క్రియేటింగ్ ఎకో హ్యాబిటేట్స్, దట్ సెలబ్రేట్స్ లివింగ్ అంటూ వినూత్న రీతిలో ఉండే ప్రాజెక్టులను చేపడుతోంది. నిర్మాణ రంగంలో మూడు దశాబ్ధాల సుదీర్ఘ అనుభవం తర్వాత పర్యావరణహితమైన, సుస్థిరమైన జీవనప్రమాణాలను కలిగిన ఇండ్లను ఎందుకు నిర్మించకూడదనే తపనతో మొదలైన ఆయన ప్రయాణం... ఇప్పుడు పల్లెల్లోనూ ఆధునిక జీవనశైలికి అనువైన ప్రాంతాలను నిర్మిస్తున్నారు. గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులతో నిర్మాణ రంగానికే ఆదర్శంగా నిలుస్తున్నా ఆర్గానో నిర్మాణ సంస్థ వ్యవస్థాపకులు నగేష్ బత్తుల చెప్పినా పర్యావరణహితమైన ఇండ్ల విశేషాలతో ఈ వారం విశాలభారతి రియల్ టాక్.



నిర్మాణ రంగంతో తనకున్న మూడు దశాబ్ధాల అనుభవాన్ని రంగరించి ప్రకృతికి నిలయమైన ఆవాసాలను నిర్మిస్తున్నారు. వందలాది ప్రాజెక్టులకు ఆర్కిటెక్చరింగ్ చేసిన చేతులతోనే... పర్యావరణం పరిఢవిల్లే ప్రాజెక్టులను చేపడుతున్నారు. సిటీ లైఫ్‌తో విసిగిపోయిన ఎంతో మందిని ప్రకృతికి చెంతకు చేరుస్తున్నారు. ఉన్నచోటనే నివాసితుల అవసరాలకు అనుగుణంగా సేంద్రీయ విధానంలో పెంచుతున్న పాడి, పంటలతో ప్రకృతి ఒడిలో అరుదైన రెసిడెన్షియల్ కమ్యూనిటీలను నిర్మిస్తున్నారు. చుట్టూ పచ్చని చెట్లూ, పక్షుల కిలకిలరావాలతో పల్లె అందాలు, అనుభూతుల నడుమ జీవించే చక్కని పొదరిళ్లను అందిస్తున్నారు. మెరుగైన వసతులు, పుష్కళమైన ల్యాండ్ బ్యాంక్, అంతకు మించిన మెరుగైన వాతావరణం కలిగిన హైదరాబాద్ నగరంలో కాంక్రీట్ జంగిల్ ట్రెండ్‌కు భిన్నంగా కొనుగోలుదారులను మట్టికి, ప్రకృతికి దగ్గర చేస్తున్నారు.

## ప్రకృతి నిలయాలకు 'నాంది'

పదేళ్ల కిందట ఆర్గానో సంస్థను ప్రారంభించిన నగేష్ బత్తుల.... అప్పటి నుంచి సిటీకి గంట వ్యవధిలో చేరుకునే ప్రాంతాలను ఎంపిక చేసుకుని రూర్బన్ కమ్యూనిటీలకు నాంది పలికారు. అలా తొలి ప్రాజెక్టును ఆర్గానో నాంది పేరిట ఆవిష్కరించారు. దాదాపు 36 ఎకరాల విస్తీర్ణంలో 70 ఫార్మ్ హౌజ్‌లను నిర్మించి కమ్యూనిటీ పరిధిలోనే వ్యవసాయం, సుస్థిరమైన విధానాలతో వినూత్న రీతిలో ఉండే గేటెడ్ కమ్యూనిటీని నిర్మించారు. మొత్తం విస్తీర్ణంలో రెండొంతల పరిధిలో కలెక్టివ్ ఫార్మింగ్, మరోక వంతు పరిధిలో వ్యక్తిగతంగా పెరటి సాగుకు అనుకూలంగా ఉండేలా నివాసాలను తీర్చిదిద్దారు. ఇక కమ్యూనిటీలో ఇండోర్, అవుట్ డోర్ స్పేస్‌లో ఏర్పాటు చేసిన క్లబ్ హౌజ్, పరిసరాలన్నీ కూడా పర్యావరణహితంగా ఉండటంతోపాటు, పది కాలాలు ప్రశాంత జీవనాన్ని ఆస్వాదించేలా ఈ ప్రాజెక్టును సిటీ శివారులో, హిమయత్ సాగర్‌కు సమీపంలో చేపట్టారు. ఆ తర్వాత నిజామాబాద్ సమీపంలో ప్రొఫెషనల్స్ ఉండేందుకు వీలుగా రూర్బన్ నెస్ట్ ప్రాజెక్టును చేపట్టారు. పచ్చని వాతావరణంలో సుస్థిరమైన విధానాలతో పర్యావరణ హితమైన ప్రాజెక్టులను, ప్రకృతితో మమేకం చేస్తూ సామాజిక, పర్యావరణ ప్రభావాన్ని కలిగించేలా పట్టణాలతో దూరమైన పల్లె జీవనశైలిని జనాల చెంతకు చేర్చారు.

## ఏకో ఫ్రెండ్లీ లివబుల్ ఇండ్లు...

పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే, సుస్థిర విధానంలో ఉండే గృహ సముదాయాలను ఆర్గానో నిర్మిస్తోంది. పర్యావరణాన్ని కాపాడుతూ, నెట్ జీరో లక్ష్యంతో ఇన్నాళ్లు గజిబిజీ జీవన విధానాన్ని సాంత్వన పొందే విధానమైన ఇండ్లను చేపడుతున్నారు. ప్రస్తుతం చేవెళ్లకు సమీపంలో ఆర్గానో అంతార, ఆర్గానో దామెరగిద్ద, ఆర్గానో కందవాడ ప్రాజెక్టులను చేపట్టగా... నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ కమ్యూనిటీలో ఉండే వారికి స్వచ్ఛమైన పరిసరాలతోపాటు, పర్యావరణానికి ఏ మాత్రం హాని చేయకుండా, కార్బన్ ఎమిషన్ తక్కువగా ఉండేలా, సేంద్రీయ సాగు విధానాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. పదేళ్ల కాలంలో చేపట్టిన ప్రతి ప్రాజెక్టులో జీవవైవిధ్యం పెంపొందించడమే కాకుండా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉండేందుకు వీలుగా ఉన్నాయి.

## అంతర్జాతీయ గుర్తింపు...

కస్టమర్‌కు ఏం కావాలనే దాన్ని తెలుసుకుని, పర్యావరణాన్ని ఎలా పెంపొందించాలి, ప్రకృతితో కూడిన జీవనశైలిని ఎలా అందించాలనే ఉద్దేశ్యంతో ఏకో ఫ్రెండ్లీ ప్రాజెక్టులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటే కేవలం ఆకాశన్నంటే బిల్డింగులు మాత్రమే కాదనీ, జీవావరణాన్ని నిర్వీర్యం చేయకుండా, సహజ వనరులను పునర్వినియోగించుకుని పర్యావరణాన్ని సంరక్షిస్తూ... ప్రతి నిమిషం జీవితాన్ని ఆస్వాదించేలా సొంతింటిని అందిస్తున్నారు. దీంతో వీరికి అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. 2018లో వరల్డ్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఇచ్చే సస్టెయినబుల్ కమ్యూనిటీ అవార్డును సొంతంగా చేసుకుంది. ఆస్ట్రేలియా, చైనా, హాంకాంగ్ వంటి దేశాల నుంచి పోటీని ఎదుర్కొని సుస్థిర, పర్యావరణహితమైన ఇండ్లకు భారత్ నాయకత్వం వహించేలా ఆర్గానో పేరుగాంచింది. అదేవిధంగా అదే సంవత్సరం నెట్ జీరో నివాస సముదాయంగా నిలిచింది. ఆర్గానో నాంది ప్రాజెక్టు ద్వారా గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులకు భవిష్యత్‌ను ఉందనీ నిరూపించింది. ఇక ఆర్గానో చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు ఐజీబీసీ సర్టిఫై చేయగా... ఏజీస్ బెల్ గ్రహం అవార్డు పోటీల్లో రియల్ ఎస్టేట్ రంగంలో వినూత్న ఆవిష్కరణ విభాగంలో ఫైనలిస్టుగా నిలిచింది.






## పాడి సంపద, సేంద్రీయ వ్యవసాయం...

ఎకరాల విస్తీర్ణంలో ఉండే గృహ సముదాయాలను నిర్మిస్తున్న ఆర్గానో... అందరీ బిల్డర్ల కంటే ఎంతో వైవిధ్యమైన మౌలిక వసతులను కల్పిస్తోంది. సాధారణంగా కనిపించే ఓపెన్ స్పేస్, కిడ్స్ ప్లే ఏరియా, క్లబ్ హౌజ్ వంటి సర్వసాధారణంగా ఉండే సౌకర్యాలకు ధీటుగా కమ్యూనిటీ అవసరాలకు సరిపోయేలా పాడి సంపద, సేంద్రీయ విధానం కమ్యూనిటీ సాగును ప్రోత్సహిస్తోంది. అంటే కమ్యూనిటీ పరిధిలో ఉండేవారే స్వతహాగా సాగు చేసుకుని, అవసరాలకు తగినంత పంటలను పండించుకునే విధంగా కమ్యూనిటీ ఫార్మింగ్ కోసం భారీ మొత్తంలో భూమిని కేటాయిస్తారు. అదేవిధంగా ఆధునిక జీవనశైలిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా క్లబ్ హౌజ్, కమాన్ వర్క్ స్పేస్‌తో వర్క్ ఫ్రం హోం మాదిరిగానే వర్క్ ఫ్రం ఫార్మ్ తరహాలో అన్ని మౌలిక వసతులతో ఏకో ఫ్రెండ్లీ హౌజింగ్ కమ్యూనిటీని ఆర్గానో డెవలప్ చేస్తోంది. ఆర్గానిక్ విధానంలో చేపట్టే సాగు పద్ధతుల ద్వారా స్థానికులకు రసాయనాలు లేని ఆహార పంటలను ఆస్వాదించే అవకాశం ఉంది. ఇక ప్రకృతి ప్రసాదించిన వర్షపు నీటిని సేకరించిన తాగు, సాగు అవసరాలకు వీలుగా శాస్త్రీయంగా నిల్వ చేసుకునేలా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. కమ్యూనిటీలో నివాసం ఉండేవారికి స్వచ్ఛమైన గాలిని అందించేందుకు చుట్టూ విస్తరించిన గ్రీనరీ ఎంతగానో సహకరిస్తుంది. దీంతోపాటు నేలను కాపాడుకుంటూ, నేల స్వభావాన్ని సేంద్రీయ విధానాన్ని పెంపొందించే విధానంలో రసాయన రహిత ఎరువులు, కమ్యూనిటీలో ఉత్పత్తి అయిన చెత్తను సేంద్రీయ విధానంలో రీసైక్లింగ్ చేసి వినియోగంలోకి తీసుకువస్తున్నారు. అదేవిధంగా జీరో కార్బన్ ఎమిషన్ అందించే విధంగా సోలార్ వినియోగం, బయోగ్యాస్ ప్లాంట్ వంటి శక్తి వనరులను కమ్యూనిటీ అవసరాల కోసం ఏర్పాటు చేశారు.

## పలు దశల్లో ఆర్గానో ప్రాజెక్టులు..

దిగ్విజయంగా రెండు ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకు వచ్చిన తర్వాత.. రంగారెడ్డి జిల్లా పరిధిలో మూడు ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. ఐటీ కారిడార్ నుంచి సుమారు 40-50 కిలోమీటర్ల దూరంలో రూర్బన్ ప్రాజెక్టులను ఆర్గానో చేపడుతుంది. ప్రస్తుతం మార్కెట్‌లో జరిగే ఫార్మ్ ల్యాండ్స్ వ్యాపారానికి భిన్నంగా... ఎంతో వైవిధ్యంగా, అన్ని అనుమతులతో ప్రాజెక్టులను తీర్చిదిద్దుతున్నారు. 60 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఆర్గానో అంతారం రేరా అనుమతులతో చేపడుతున్నారు. 26 ఎకరాలను గ్రీన్ స్పేస్‌గా తీర్చిదిద్దగా ఇందులో త్రిపుల్ బెడ్రూం విల్లాలు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా ఆర్గానో కందవాడను రేరా అనుమతులతో 50 ఎకరాల విస్తీర్ణంలో 5 బెడ్రూంల సువిశాలమైన ఇండ్లను నిర్మిస్తున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో రేరా అనుమతులతో చేపట్టిన ఆర్గానో దామెరగిద్ద ప్రాజెక్టులో 2-3 బెడ్రూం ఇండ్లు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. వీటితోపాటు లోరైజ్ వర్టికల్ ఫార్మ్ హౌజ్‌లను ఆర్గానో రూపకల్పన చేస్తోంది. ఫారెస్ట్ హోమ్స్ పేరిట మరో వినూతన్న ప్రాజెక్టులను ఆర్గానో చేపట్టేందుకు సిద్ధమైంది.



నగేష్ బత్తుల
మేనేజింగ్ డైరెక్టర్



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


# తెలంగాణలో 8 నుంచి 10 స్థానాల్లో గెలుపు

- ఏపీలో బీజేపీ ఖాతా తెరవబోతోంది
- తమిళనాడు, కేరళలోనూ సీట్లు పెరగబోతున్నాయి
- ఈటల రాజేందర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ 8 నుంచి 10 స్థానాల్లో గెలవబోతోందని ఈటల రాజేందర్ అన్నారు. కాశీలోని కేదార్ ఘాట్ కర్పత్రి మహరాజ్ మఠ్ లో గురువారం జరిగిన సమావేశంలో ఈటల మాట్లాడారు. ఒక్క తెలంగాణ మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్ లోనూ ఖాతా తెరుస్తున్నామని ఆయన జోస్యం చెప్పారు. అంతేకాకుండా తమిళనాడు, కేరళలోనూ బీజేపీకి సీట్లు గణనీయంగా పెరగబోతున్నాయని వెల్లడించారు. బీజేపీ అంటే ఉత్తర భారతదేశ పార్టీ అనేవారని, కానీ ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్ నుండి కచ్ వరకు, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలో ఎక్కడికి వెళ్ళినా మోడీ తమ నేత అని చెబుతున్నారన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి చౌబే, బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ ఉన్నారు.



# కింగ్ ఫిషర్ కొరత నిజమే

- మిగిలిన బీర్లు దొరుకుతున్నాయి • షరతుల ప్రకారమే లైసెన్సులు
- నిబంధనలకు లోబడే కొత్త బ్రాండ్లకు పర్మిషన్ • ఎక్సైజ్ శాఖ క్లారిటీ

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో బీర్ల కొరత లేదని.. కేవలం కింగ్ ఫిషర్ బ్రాండ్ కొరత తప్ప.. మిగతా అన్ని రకాల బీర్లు అందుబాటులో ఉన్నాయని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. బీరు తయారు చేసే బ్రూవరీస్ కంపెనీలకు మూడో షిఫ్ట్ అనుమతించక పోవడంతో కృత్రిమ కొరత ఏర్పడిందని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణలో ఆరు బీరు తయారు చేసే బ్రూవరీస్ కంపెనీలు ఉన్నాయని.. ప్రభుత్వ అనుమతి ఉన్న బీరు తయారీ కంపెనీలు లైసెన్స్‌లు షరతుల ప్రకారమే.. ఉత్పత్తి చేయడానికి అనుమతి ఉంటుందని పేర్కొంది. సాధారణంగా ఒక షిఫ్టుకు అనుమతి ఉంటుందని.. కానీ, డిమాండ్ మేరకు బ్రూవరీస్ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని అవసరమైన రుసుం చెల్లించిన వారికి మూడు షిఫ్టులకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపింది. ఆరు బ్రూవరీస్‌లో నాలుగు బ్రూవరీస్ 95శాతం వారి డిమాండ్ కలిగిన బ్రాండ్స్ చేస్తాయని పేర్కొంది. బీరు ఉత్పత్తి కంపెనీలు చేసే నాలుగు కంపెనీలకు మూడు షిఫ్టులకు అనుమతి తీసుకున్నారని చెప్పింది.

డిమాండ్ ఉన్న నాలుగు కంపెనీల రోజువారి ఉత్పత్తి సామర్థ్యం 1.66లక్షల కేసులని.. మూడు షిఫ్టుల్లో 4.98లక్షలు కేసులు తయారు చేయాల్సి ఉంటుందని తెలిపింది. కానీ, మూడు షిఫ్టులు నడిపేందుకు అనుమతి తీసుకున్న కంపెనీలు మూడు షిఫ్టుల్లో కేవలం 2.51 లక్షల కేసుల బీరును మాత్రమే ఉత్పత్తి చేశాయని తెలంగాణలో వేసవిలో బీరు సరాసరి రోజుకు 2లక్షల కేసులు జరుగుతాయని చెప్పింది. ఇప్పటి వరకు 7.57 లక్షల కేసుల బీరు కేసులు బ్రెవరీస్ కార్పొరేషన్ డిపోల్లో బ్రూవరీస్‌లో నిల్వలు ఉన్నాయని పేర్కొంది. బీర్ల కొరత లేదని.. మూడు షిఫ్టుల్లో అనుమతి తీసుకున్న కంపెనీలు తగింత ఉత్పత్తి చేయకపోవడంతో బీరు కొరత ఏర్పడిందని చెప్పింది.







ఎక్సైజ్ శాఖ యంత్రాంగం అన్ని రకాల చర్యలు చర్యలు తీసుకుంటుందని.. నిల్వలకు కొరత లేకుండా చూస్తున్నామని వివరించింది. ఇక తెలంగాణలో కొత్త బ్రాండ్‌ల అనుమతికి సంబంధించి గతంలో నుంచి కొనసాగుతున్న పద్ధతినే కొనసాగిస్తున్నామని.. కొత్త సంస్థలు తమ బ్రాండ్స్‌ను తెలంగాణ బేవరీజెస్ కార్పొరేషన్‌కు సరఫరా చేయడానికి నిబంధనలకు కట్టుబడి ఉంటామన్న వారికే అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపింది. గత ఐదేళ్లలో తెలంగాణలో దాదాపు 360 కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతి ఇవ్వడం జరిగింది. గడిచిన ఐదు నెల్లలో నాలుగు బీరు బ్రాండ్స్‌ను సరఫరా చేసేందుకు కార్పొరేషన్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించింది.

# ఫోన్ ట్యాపింగ్ పై బీజేపీ ఆందోళన

- నేడు ధర్నాకు పిలుపు
- ఇందిరాపార్కు వేదికగా నిర్వహించాలని బీజేపీ నిర్ణయం

**విశాల భారతి, హైదరాబాద్:**

ఫోన్ ట్యాపింగ్ పై బీజేపీ ఆందోళనలకు సిద్ధమవుతోంది. ఈ కేసును సీబీఐ విచారణకు ఆదేశించాలని కమలం పార్టీ డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరి అధికారంలోకి వచ్చాక ఆ అంశాన్ని పట్టించుకోలేదని పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు. అందుకే ఈ కేసును కూడా నీరుగారుస్తారనే ఉద్దేశ్యంతో బీజేపీ అలర్ట్ అయి ధర్నాకు పిలుపునిచ్చింది. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వేదికగా శుక్రవారం ధర్నా చేపట్టాలని శ్రేణులు భావిస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు కూడా సిద్ధం చేస్తున్నారు. కాగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో ధర్నా చేపట్టేందుకు ఎన్నికల కమిషన్ కు బీజేపీ నేతలు లేఖ రాశారు. కాగా ధర్నాకు అనుమతి లభించినట్లు బీజేపీ నేత స్పష్టంచేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని దేశద్రోహంగా భావించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని విచారణలో చెబుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు



చర్యలు తీసుకోవడం లేదని ధర్నా చౌక్ నుంచి ప్రశ్నించనుంది. కాంగ్రెస్ సర్కార్ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన కీలక వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా బీఆర్ఎస్ ఓటుకు నోటు కేసులో కూడా బీఎల్ సంతోష్ ను టార్గెట్ చేయాలని భావించడంపై బీజేపీ సీరియస్ గా ఉంది. అందుకే ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కమలం పార్టీ డిమాండ్ చేస్తోంది.

# నీట్ ఉచిత అవగాహన తరగతులు

- వచ్చే నెల 5 నుంచి 9 వరకు
- జూన్ 3 వరకు రిజిస్ట్రేషన్ కు చాన్స్

**విశాలభారతి,హైదరాబాద్:**

జాతీయ స్థాయిలో మెడికల్ అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్ 2025కు సన్నద్ధమయ్యే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఉచిత అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు మెటామైండ్ అకాడమీ సంస్థ చైర్మన్ మనోజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. కాగా జూన్ 5 నుంచి 9వ తేదీ వరకు ఉచితంగా ఈ అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు మనోజ్ కుమార్ వెల్లడించారు. కాగా ఈ ఐదు రోజుల పాటు ఉచిత హాస్టల్ సౌకర్యాన్ని కూడా కల్పించినట్లు చెప్పారు. ఈ అవగాహన తరగతుల్లో పలు సబ్జెక్టుల్లో సీనియర్ అధ్యాపకులు, మెడికోలచే అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నీట్ సాధనలో ఎదురయ్యే సవాళ్లు, మొదటి ప్రయత్నంలోనే నీట్ ఎలా సాధించాలనే అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు మనోజ్ కుమార్ తెలిపారు. బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కాగా మొదటి వంద మందికి




మాత్రమే ఉచిత హాస్టల్ వసతి కల్పించనున్నట్లు మనోజ్ కుమార్ పేర్కొన్నారు. కాగా జూన్ 3లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని, వివరాలకు 9090898928/9090898902 నంబర్లకు సంప్రదించాలని కోరారు.



# పోలీసులపై దాడి చేసిన ఇండియన్ ఆర్మీ

- హౌస్ ఆఫీసర్‌తో ఐదుగురు పోలీసులకు గాయాలు
- 16 మంది ఆర్మీ సిబ్బందిపై కేసు నమోదు

**విశాలభారతి జమ్ముకశ్మీర్:**

ఇండియన్ ఆర్మీ సిబ్బంది పోలీస్‌స్టేషన్‌పై దాడి చేశారు. ఈ దాడిలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)తోపాటు ఐదుగురు పోలీసులకు గాయాలయ్యాయి. ఈ ఘటన జమ్ముకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో చోటుచేసుకుంది. దీంతో సంబంధమున్న 16 మంది ఆర్మీ సిబ్బందిపైనా కేసు నమోదైంది. వీరిలో లెఫ్టినెంట్ కల్నల్ స్థాయి అధికారులు ముగ్గురు ఉన్నారు. మంగళవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఓ కేసు దర్యాప్తులో భాగంగా బాత్పొరా గ్రామంలో నివసిస్తున్న సైనికుడి ఇంట్లో మంగళవారం ఉదయం పోలీసులు సోదాలు నిర్వహించారు. దీనిపై ఆగ్రహించిన సైనికాధికారులు తమ సిబ్బందితో కలిసి అదేరోజు రాత్రి 9.30 సమయంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి గలాటా సృష్టించారు. అక్కడున్న సిబ్బందిపై భౌతిక దాడికి దిగారు. పోలీసు ఉన్నతాధికారుల ఫిర్యాదు మేరకు ఆర్మీ సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు పోలీసులు, ఆర్మీ మధ్య ఎలాంటి భౌతిక దాడి జరగలేదని రక్షణశాఖ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. స్థానిక ఆర్మీ యూనిట్‌కు, పోలీసులకు మధ్య కార్యాచరణ పరమైన విభేదాలు తలెత్తిన మాట వాస్తవమేని, వాటిని సామరస్యంగా పరిష్కరించుకున్నామని తెలిపారు.

# డ్రగ్స్ మహమ్మారి మీద ఉక్కుపాదం

- నకిలీ విత్తనాల సరఫరా, క్రయ విక్రయాలను అరికట్టేందుకు కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- నూతన నేరన్యాయ చట్టాల మీద పోలీసు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం




**రాచకొండ, విశాలభారతి:**

డ్రగ్స్ కట్టడి, నూతన నేరన్యాయ చట్టాలు, నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం తీసుకోవలసిన చర్యల గురించి ఘట్ కేసర్ లోని ఏస్ ఇంజినీరింగ్ కళాశాలలో కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ రాచకొండ డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు, ఇతర అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు మాట్లాడుతూ.. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలను అణచివేయాలని, వారి మీద పిడి చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ఎన్ డీపిఎస్ చట్టం అమలు తీరు పట్ల దర్యాప్తు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నూతన నేరన్యాయ చట్టాల ప్రకారం దర్యాప్తు విధానాలను పాటించాలని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఎన్ డిపిఎస్ చట్టం1985 ప్రకారం కేసులు నమోదు చేసి నేరస్తులకు గరిష్ఠ శిక్ష పడేలా చేయాలని సూచించారు. ఈ ఏడాది రాచకొండ పరిధిలో ఇప్పటి వరకు 92 కేసులు నమోదయ్యాయని, 181 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్, ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ చంద్రమోహన్, డీసీపీ ఎస్ఓటి మురళీధర్, అదనపు డిసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కోమాలో ఉన్న భర్త ఆస్తిని భార్య అమ్ముకోవచ్చు

**ఉత్తర్వులు జారీ చేసిన మద్రాస్ హైకోర్టు**

**విశాలభారతి తమిళనాడు:**

భార్యకు కొమాలో ఉన్న భర్త ఆస్తి విక్రయించే హక్కు ఉందని మద్రాసు హైకోర్టు ఉత్తర్వు ఇచ్చింది. అనారోగ్యంతో బాధపడుతూ కోమాలోకి వెళ్లిన భర్త ఆస్తులకు తనను గార్డియన్‌గా నియమించాలని కోరుతూ చెన్నైకి చెందిన శశికళ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని పరిశీలించిన సింగిల్ బెంచ్ జడ్జి.. అందుకు చట్టంలో స్థానం లేదని, పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించి సివిల్ కోర్టును ఆశ్రయించాలని ఉత్తర్వు ఇచ్చారు. దీనిపై శశికళ అప్పీల్‌కు వెళ్లగా జస్టిస్ స్వామినాథన్, జస్టిస్ బాలాజీల ధర్మాసనం విచారించింది. చట్టంలో ఏ మార్గం లేకపోయినా 'సంరక్షకురాలు' అనేలా కోర్టు ఉత్తర్వులు ఇవ్వొచ్చు అని గతంలో కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం ఈ సందర్భంగా గుర్తుచేసింది. భర్త ఆస్తుల నిర్వహణకు భార్యకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను కొట్టివేసింది.



శశికళను తన భర్త శివకుమార్‌కు గార్డియన్‌గా నియమించి, రూ.కోటి విలువైన ఆస్తిని విక్రయించేందుకు అనుమతించింది. అందులో రూ.50 లక్షలు శివకుమార్‌పై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వచ్చే వడ్డీ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

# జమ్ము - పూంఛ్ రహదారిపై ఘోర ప్రమాదం

- లోయలో పడ్డ ప్రయాణీకుల బస్సు
- 21 మంది మృతి, 40మందికి గాయాలు



**విశాలభారతి జమ్మూకశ్మీర్:**

జమ్మూకశ్మీర్‌లోని జమ్ము పూంఛ్ రహదారిపై బస్సు అదుపుతప్పి లోయలో పడిపోవడంతో భారీ ప్రాణనష్టం సంభవించింది. 21 మంది మృతి చెందారని, 40 మంది గాయపడ్డారని అధికారులు వెల్లడించారు.

ఉత్తరప్రదేశ్‌లోని హథ్రాస్ నుంచి ప్రయాణికులతో బయల్దేరిన బస్సు.. జమ్ములోని అఖ్నూర్ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. జమ్మూపూంఛ్ రహదారిపై అదుపుతప్పి లోయలో పడిపోయింది'' అని వెల్లడించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగతున్నాయని చెప్పారు. గాయపడిన వారిని అఖ్నూర్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ''ఈ ఘటన తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను'' అని సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు.

# తెలంగాణ గీతానికి ప్రభుత్వం ఆమోదం

**విశాలభారతి తెలంగాణ:**

సీఎం రేవంత్ రెడ్డి సమావేశయ్యారు. ఈ సందర్భంగా.. సంగీత దర్శకుడు కీరవాణి, ఆయన బృందం 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని ఆలపించారు. గీతంలో చేసిన మార్పులను కవి అందెశ్రీ వివరించారు. 13 చరణాలతో ఉన్న పూర్తి గీతం నిడివి 13.30 నిమిషాలు ఉంటుందని తెలిపారు. చరణాలు తగ్గించి రెండున్నర నిమిషాలతో రూపొందించిన గీతాన్ని కూడా వినిపించారు. రెండూ బాగున్నాయని నేతలు అన్నారు. మఖ్దూం మొహినుద్దీన్, కొమురం భీం, షేక్ బందగీ వంటి తెలంగాణ యోధుల పేర్లు కూడా ఆ గీతంలో చేర్చాలని నాయకులు సూచించగా.. పరిశీలించాలని కవి అందెశ్రీకి సీఎం సూచించారు. రాష్ట్ర అధికార చిహ్నాన్ని ఇంకా ఖరారు చేయలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చిహ్నంపై ఎలాంటి భేషజాలు, పంతాలు లేవని చెప్పారు. అందరి సూచనలు తీసుకుంటామని.. అవసరమైతే కేబినెట్, అసెంబ్లీలో చర్చించాకే తుది నిర్ణయం ఉంటుందని తెలిపారు. సమావేశంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు తెలంగాణ జన సమితి నేత కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily





## ఘనంగా అక్కినపల్లి సాయికి పుట్టినరోజు -శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్ పల్లి,విశాలభారతి:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి పుట్టినరోజు సందర్భంగా గురువారం వివేకానందనగర్ కాలనీలోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, గోపాల్ రావు, శంకర్ రెడ్డి, పి. దుర్గాప్రసాద్ రావు, బుల్లెట్ శీను, సాయి, ఫణీంద్ర, వికీ్క తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ కొరడా

- కూల్చివేతలను అడ్డుకునేందుకు స్థానికుల ప్రయత్నం

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చందనగర్ డివిజన్ పరిధి లోని దీప్తి శ్రీనగర్ సర్వేనెంబర్ 101 లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ, అధికారులు కొరడా ఝులిపించారు.చందానగర్ డివిజన్ పరిధిలోని 101 సర్వేనం లో గల దీప్తి శ్రీనగర్ లో పదుల సంఖ్యలో వెలిసిన అక్రమ నిర్మాణాలను జేసీబీ సాయంతో కూల్చివేశారు.అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ఉదయం 11 గం లకు మియాపూర్ పోలీసుల సాయంతో హెచ్ ఎం డి ఎ,అధికారులు అక్కడకు చేరుకున్నారు. దీంతో అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తుండగా స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేయగా ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. హెచ్ ఎం డీ ఏ అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ గౌతం మాట్లాడుతూ. 101 లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు అందాయి. దీంతో అధికారులు సిబ్బంది అక్కడకు చేరుకొని అక్రమాలను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా అక్రమిస్తే ఉపేక్షించేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనకాడమని హెచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎస్ఐ సంతోష్ రెడ్డి,క్రాంతి,రఘు, పాల్గొన్నారు.



# వృద్ధుడి దారుణ హత్య

- పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన నిందితుడు .?

**చిట్యాల,విశాలభారతి:**చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో వృద్ధుడు దారుణ హత్యకి గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరస్థుడు జువాజి శ్యామ్ వయస్సు 32 కులం ముదిరాజ్ వృత్తి వ్యవసాయం.తన పొలం వద్ద చేసిన మైసమ్మ పండుగకు మృతుడు సాయిలు హాజరు కాలేదని అతనికి మంత్రాలు రావడం వల్లనే మైసమ్మ పండుగకు రాలేదని కోపంతో ఎలాగైనా చంపాలని గురువారం సాయంత్రం మృతుడు తన పొలం వద్ద ఉండగా బలమైన ఆయుధంతోని మృతిని తల మీద బలంగా కొట్టడంతో సాయిలు అక్కడికక్కడే మరణించడం జరిగింది. సంఘటనా స్థలాన్ని సీఐ కైగూరి నాగరాజు, ఎస్ ఐ సైదాబాబు లు పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు. నిందితుడు హత్య చేసిన అనంతరం పోలీస్ స్టేషన్ కి వచ్చి లొంగిపోయినట్లు సమాచారం.?

## ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని శివకృష్ణ



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఎబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగోని శివకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అమ్ముతూ,విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్నా వాటిని ఏ కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు,స్పెషల్ ఫీజులు, బస్సుఫీజు,యూనిఫామ్ ఫీజు,బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు టెక్నో,ఈ టెక్నో,డిజి,టాలెంట్,ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల నడపవద్దని పాఠ్యపుస్తకాలను అమ్మకాలు జరపకూడదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి,స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దుచేసి వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన ఘనకార్యాలు ఏంటి?

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి విశాలభారతి:**బీఆర్ఎస్ ప్రభుత్వంలో కవిత బతుకమ్మ పాటలు ఏ ఆర్ రెహమాన్ తో పాడిస్తే ఆంధ్ర ప్రాంతం వారు కాదా అని ప్రశ్నించారు. చిన్న జీయర్ స్వామి ట్రస్టుకు ఎకరానికి 12 కోట్ల విలువగల భూమిని కేవలం 16 లక్షలకు కట్టబెట్టారని, ఆయన ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు కాదా అని గుర్తు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్ల విలువ గల కాంట్రాక్టును మేఘ కృష్ణారెడ్డి కి అప్పగించిన వారు ఆంధ్రులు కాదా అని ప్రశ్నించారు. యాదగిరిగుట్ట క్షేత్రంలో డిజైను ఆనంద్ సాయి కి ఇచ్చిన మీరు అప్పుడు ఆంధ్ర వాళ్ళు గుర్తుకు రాలేదా? మీరు చేస్తే ఒప్పు ఇతరులు చేసే తప్పా అని ధ్వజమెత్తారు. ఇలాంటి చిల్లర ట్రిక్కులు, పాలిటిక్స్ రాజకీయాలు మానుకొని ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు సరైన సమాచారాలను ఇవ్వాలని గుర్తు చేశారు. హీరోయిన్ సమంత కు మన బ్రాండ్ అంబాసిడర్ చేశారని, కోట్లాది రూపాయలు ఇచ్చినవారు మీదేకదా అన్నారు. శారదా పీఠానికి రెండు కోట్ల విలువ గల చేసే భూమిని ఒక రూపాయి కట్టబెట్టింది మీరు వారు ఆంధ్ర కాదా తెలంగాణలో స్వామీజీలు లేరా ?కాంట్రాక్టర్లు లేరా? తెలంగాణ కు చెందిన వారు బ్రాండ్ అంబాసిడర్ పనికిరారా అప్పుడు ఎందుకు ఆంధ్ర వాళ్ళకి ఇచ్చారు? రాజకీయ డ్రామాలు మానుకోవాలని హితవు పలికారు, తెలంగాణకు చెందిన గాయకుడు అందెశ్రీ పాడిన గేయానికి సంగీతం ఆస్కార్ అవార్డు కీరవాణి అందిస్తే తప్పేంటని, గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించకపోవడం మీకు సిగ్గుచేటన్నారు. దాన్ని రాష్ట్ర గీతంగా ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గుర్తించి తీసుకోవడం ద్వారా ఆమోదించిన విషయంలో దానికి గగ్గోలు పెట్టడం సబబు కాదన్నారు. రాజముద్రలో అమరవీరుల స్తూపం ఉంటే తప్పేముందని అమరవీరుల త్యాగాల ఫలితం రాష్ట్రం వచ్చింద నారు. మంచిని స్వాగతించాలి కానీ అడ్డగోలుగా మాట్లాడడం సబబు కాదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# అవతరణ వేడుకలకు సోనియా రాక

- సోనియా ఆఫీసు నుంచి సీఎంవోకు సమాచారం
- రేపు పూర్తి షెడ్యూల్ వచ్చే అవకాశం

**విశాల భారతి:**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హాజరుకానున్నారు. ఈ మేరకు సోనియాగాంధీ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం అందినట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర అవతరణ వేడుకలకు హాజరుకావాలని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ఆమెను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో జూన్ 2న తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించనున్న వేడుకలకు సోనియా హాజరుకానున్నారు. ఆమె పర్యటనకు సంబంధించి పూర్తి షెడ్యూల్ రావాల్సి ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.




## చాలా లేటుగా స్పందిస్తున్న జీహెచ్ఎంసి యంత్రాంగం

- నోటీసులు ఇవ్వకుండా కూల్చుతున్నారని అడ్డుకున్న నిర్మాణదారులు.
- అక్రమ కట్టడాలు తొలగించిన కాప్రా జీహెచ్ఎంసి అధికారులు.

**కుషాయిగూడ, విశాల భారతి:** ఎలక్షన్లని, మీటింగ్లని, కోర్ట్ కేసులని అనేక సాకులు చెప్పే జీహెచ్ఎంసి అధికారులు ఒక్కసారిగా మేలుకొన్న జీహెచ్ఎంసి అధికారులు సిటిలోని పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. గురువారం కాప్రా జీహెచ్ఎంసి పరిధిలోని ఏఎస్ రావ్ నగర్ డివిజన్, కాప్రా డివిజన్ లలో నడవడానికి వీలు లేకుండా ఉన్న ఫుట్ పాత్ లలో వెలిసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లను, టిఫిన్ సెంటర్ లను, బోర్డులను, ఫ్లెక్సీలతోపాటు పలు అక్రమ నిర్మాణాలను జేసిబి సహాయంతో గురువారం అధికారులు, సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. జీహెచ్ఎంసి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్కిల్ పరిధిలోని రాధిక సిగ్నల్ నుండి కాప్రా ఎంఆర్ఓ ఆఫీస్ వరకు ఆక్రమణలకు గురైన రోడ్ల కబ్జాలను, ఫుట్ పాత్ ఆక్రమణలు, టిఫిన్ సెంటర్లు, అక్రమ కట్టడాలను జేసీబి సహాయంతో తొలగించారు. ఈ కూల్చివేతల్లో కాప్రా జీహెచ్ఎంసి డీసి ముకుంద్ రెడ్డి, ఏసీపి గిరిరాజ్, టౌన్ ప్లాన్ ఆఫీసర్ యోగిశ్వర్, అశ్విని, చైన్మెన్ లు గంగాధర్, రాజు తదితర సిబ్బంది ఉన్నారు.



## ఐలా స్థలంలో గోడను తొలగించి ప్రమాదాలను నివారించండి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతే నగర్ డివిజన్ శివాలయం బస్తీకి సమీపంలో పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఐలా స్థలంలో గోడ నిర్మించడం వల్ల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందా నేపథ్యంలో ప్రమాదాలకు కారణమవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అభ్యర్థన మేరకు గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆయా ప్రాంతాన్ని పరిశీలించారు. అదే విధంగా ఈ ప్రాంతంలో అనేకమంది వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఇదే ప్రాంతంలో బస్తీవాసులు అనేక మంది ఉన్నందున ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్ ల దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఎమ్మెల్యే కృష్ణారావు స్పందించి డిసి ఐల కమిషనర్, ఐలా జోనల్ కమిషనర్ తో చర్చించి స్థలం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమయ్య, ఎర్ర నరసయ్య, డేవిడ్, సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కా రామయ్య ఇంటికి రేవంత్

- రాజముద్ర మార్పులు, చేర్పులపై చర్చ
- లోగో విషయంలో సుదీర్ఘ మంతనాలు జరుపుతున్న సీఎం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో ప్రస్తుతం లోగో లొల్లి మొదలైంది. ఆవిర్భావ దినోత్సవం దగ్గర పడుతుండటంతో ఈ లోగోపై చర్చ జరుగుతోంది. కేసీఆర్ పేరును పూర్తిగా చెరిపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని.. కేటీఆర్ విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో విపక్షాలతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం అనూహ్యంగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య ఇంటికి వెళ్లారు. రాష్ట్ర అధికారిక చిహ్నం వివాదం కావడంతో చుక్కా రామయ్యను కలిసి దానిపై చర్చించారు. చుక్కా రామయ్య నుంచి పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి గత కొన్ని రోజులుగా రాజముద్ర విషయంలో అందరితో చర్చిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాజాగా చుక్కా రామయ్య ఇంటికి వెళ్లారు. అంతకు ముందు సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దాదాపు 45 మంది ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ సమావేశం తర్వాత రామయ్య ఇంటికి వెళ్లనున్నారు. అఖిలపక్షం నేపథ్యంలో ఇప్పటికే వివిధ పార్టీల నేతలు, జేఏసీ నేతలు, ఉద్యమకారులు సచివాలయానికి చేరుకున్నారు.

కాగా.. సీఎం రేవంత్‌రెడ్డి నేడు రాష్ట్ర సచివాలయంలో ప్రతిపక్ష పార్టీలతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. విపక్షాలు సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, జానారెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రొఫెసర్ కోదండరాం, కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివ రావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఇతర ముఖ్య నాయకులు. సమావేశం కి హాజరైన సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి పలువురు కీలక నేతలు హాజరయ్యారు. కొత్త రాష్ట్ర చిహ్నం, గీతం గురించి వారితో చర్చించారు.



## ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన పట్నం సునీత మహేందర్ రెడ్డి

**విశాలభారతి,మల్కాజిగిరి:**మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుకుంటూ అల్వాల్ తోట ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అల్వాల్ సొసైటీ మాజీ ఛైర్మన్ తోట దశ్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వెయ్యి నూట పదహారు కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. తన గెలుపు కోసం అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో తనకు విజయం చేకూరుతుందని



ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషన్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, జీడి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో 16 వేల మంది ఓటు హక్కు కోల్పోయారు

- బూత్ లెవల్ ఆఫీసర్ల తప్పిదమే కారణం
- వారిని సస్పెండ్ చేయాలి
- బీజేపీ నేత జూటూరి కీర్తిరెడ్డి

**విశాలభారతి ,స్టేట్ బ్యూరో:**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో దాదాపు 16 వేల మంది ఓటు హక్కు కోల్పోయారని, బూత్ లెవల్ ఆఫీసర్ల తప్పిదమే దీనికి కారణమని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తి రెడ్డి అన్నారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కు గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ తప్పిదానికి కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆమె వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేశారు. 16 వేల మందిలో తాజాగా ఓటు హక్కు పొందినవారు కూడా ఉన్నారని ఆమె సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. స్థానికంగా ఉండే బీజేపీ వ్యతిరేక శక్తులు ఈ ఓట్ల తొలగింపులో కీలక పాత్ర పోషించాయని, వారికి స్థానిక బూత్ లెవల్ అధికారులు కూడా సహకరించినట్లు ఆరోపించారు. ఈ సమస్యను ఈమెయిల్‌తో పాటు వాట్సాప్ ద్వారా ఎన్నికల సంఘానికి



కంప్లయింట్ చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె పేర్కొన్నారు. దీనిపై వెంటనే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

# పాతాలగంగ పుడమిపై పరవళ్ళు

- వేసవి కాలంలో గ్రౌండ్ వాటర్ పుష్కలంగా
- ఎమ్మెల్యే సహకారంతో రెండు బోర్ల ఏర్పాటు

**వనపర్తి విశాల భారతి:** నియోజకవర్గంలోని వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి సహకారంతో రెండు బోర్లును వేయించారు. గురువారం కడుకుంట్ల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వేసిన బోర్లలో నీళ్లు పుష్కలంగా రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఆనందోత్సవంతో సంతోషం వ్యక్తం చేశారు. అసలే వేసవితో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో ఎమ్మెల్యే సహకరించి తాగునీరు అందించడం కోసం దృఢసంకల్పం చాలా గొప్పదని పలువురు కితాబ్ పలికారు. పాతాళ గంగ సైతం పుడమిపై పరవళ్ళు తొక్కడంతో గ్రామ ప్రజలు ఈలలు కేరింతలతో స్వాగతం పలికారు.



గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య సేవలు ఇకపై ఓడికేలో నిక్షిప్తం

- ఇండియన్ హెల్త్ స్టాండర్డ్స్, డిజిటలైజేషన్ పై కసరతు
- వైద్య అధికారులకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఓడికె పై ప్రత్యేక శిక్షణ
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**వనపర్తి విశాల భారతి:** భారత పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ఇకపై డిజిటలైజేషన్ గా మారబోతుందని , ప్రభుత్వ, ప్రవేట్ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి అంశాలను ఓడికే యాప్ లో నిక్షిప్తమై ఉంటుందని , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ విడుదల చేసిన ఆప్ పై అవగాహన శిక్షణ తరగతుల ప్రారంభించారు. అన్ని సబ్ సెంటర్ స్థాయి నుంచి జిల్లా ఆస్పత్రి వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య సేవల వివరాలను



ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ద్వారా ఉత్పన్నమైన ఓడీకే (ODK) యాప్ అసెస్మెంట్ టూల్ నందు అందిస్తున్న ఆరోగ్య సేవలు, ఉన్న సదుపాయాలు, డయాగ్నోస్టిక్స్, ఆసుపత్రిలో మౌలిక నిర్మాణం, అందుబాటులో ఉన్న పరికరాలు, మానిటరింగ్, సర్టిఫికేషన్, మానవ వనరుల జవాబుదారీతనం , నిర్వహణ, క్లినికల్ గవర్నెన్స్, మందుల గురించి ఓడికే యాప్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ రెండు రోజుల్లో కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి ,అల్లే శ్రీనివాసులు , ప్రోగ్రాం అధికారులు , మంజుల , పరిమళ, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్, భారతి** నందిపేట మండల కేంద్రంలోని మన్నూర్ పండరి ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, డొంకేశ్వర్ మండల అధ్యక్షులు గొడిసెరం భుమేష్ రెడ్డి, బోజ రెడ్డి, బార్ల భారత్ రాజ్ రెడ్డి, గాదారి గోపి, మన్నూర్ భూమేష్, పాల్గొన్నారు.



# నేడు ఐసీఎం ప్రోగ్రామ్ అడ్వైజరీ కమిటీ సమావేశం

- వివరాలు వెల్లడించిన స్టేట్ కోఆర్డినేటర్

**చిగురుమామిడి, విశాలభారతి:** 2024 25 ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రములో ఉన్న సహకార సంస్థలలో మానవ వనరుల అభివృద్ధికీ అవసరమైన అవగాహనా, శిక్షణ కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలు చేయటానికి సంస్థల వారీగా ప్రణాళికలు రూపొందించటానికి ప్రోగ్రామ్ అడ్వైసరీ కమిటీ సమావేశంను ఈ నెల 31న అంటే ఇవాళ నిర్వహించడం జరుగుతుందని స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రార్ హరిత ఐఏఎస్ అధ్యక్షత వహిస్తారని, సంస్థ డైరెక్టర్ కన్వీనర్ గా వ్యవహారిస్తారని,సమావేశానికి రాష్ట్రములోని వివిధ సహకార శాఖల ఆధిపతులు,సిబ్బంది పాల్గునున్నారని డాక్టర్ యస్. ఎల్.ఎన్. టి. శ్రీనివాస్ వివరించారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపల్ కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరిశ్రమలు, కార్యాలయాల ఎదుట జండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు పనులకు వెళ్లకుండా భోజనాలు ఏర్పాటు చేసుకొని ఒక దగ్గర కూర్చుని సమావేశాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ భారత దేశంలో 1970లో మే 30వ తేదీ నాడు కలకత్తాలో సిఐటియు ఏర్పడ్డది ఆనాటి నుండి ఈనాటి వరకు మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ కార్మికుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తా ఉన్నది 10 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలతో పాటు కార్మిక చట్టాలు కుదింపు రైతు వ్యతిరేక చట్టాల కోసం కరెంటు చట్టాన్ని కుదింపు చేసే సందర్భంలో కార్మిక కర్షక వర్గానికి పెద్దన్న పాత్ర పోషించి ముందుకు సాగినటువంటి ఘనత సిఐటియుకు దక్కిందిఅని అదేవిధంగా పేద పేదల హక్కులు ఎక్కడైతే హరింప చేస్తున్నారు. అక్కడ ఎంత పెద్ద పోరాటానికైనా నడుము బిగించి ముందుకు సాగుతుందని సిఐటియు లో విన్న సభ్యులు రాబోయే కాలంలో తమ హక్కుల కోసం



పేదల హక్కుల కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించి మన హక్కుల్ని మనం సాధించాలని స్వాతంత్రం రాకముందు తెచ్చుకున్నటువంటి చట్టాలను కేంద్ర ప్రభుత్వం హరిప్రియ చేసి 29 కార్మిక చట్టాలను నాలుగు నాలుగు కోడ్లు గా మార్చిందని ఏనాటికైనా 1038 సంవత్సరాల కింద పోరాటం చేసినటువంటి మా చట్టాలను మేము మళ్లీ తిరిగి తెచ్చుకుంటామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# 165 జంటలకు సామూహిక వివాహాలు

- హాజరైన త్రిదండి చిన్న జీయర్ స్వామి

**మణుగూరు, విశాలభారతి :** ఆదర్శ మూర్తులైన శ్రీ సీతారాముల కళ్యాణం కనులారా చూస్తున్నాయా అనుకుంటూ జనం పులకరించిపోయారు. అలవైకుంఠం ఇలకు దిగివచిందన్నట్లుగా కళ్యాణాలు కమనీయంగా జరిగాయి. అందంగా అలంకరించబడ్డ కళ్యాణ వేదికలో వేద పండితుల మంత్రోత్చరణాలు, మంగళవాయిద్యాలు, సామూహిక కల్యాణాలు వైభవంగా నిర్వహించారు. అది ఎక్కడో తెలుసా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో 165 జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించగా ఈ సామూహిక వివాహలకు త్రిదండి చిన్నజీయర్ స్వామి హాజరయ్యారు. గురువారం మణుగూరు మండలం అన్నారం గ్రామంలో నిర్వహించిన 165 సామూహిక వివాహలు సామాజిక సేవ నాయకురాలు, ట్రస్ట్ సభ్యురాలు గంట రాధ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి పాల్గొని వివాహాలు జరిపించారు. ముందుగా 165 మంది జంటలకు విశేష పూజలు పూజలు నిర్వహించి వివాహ నియమాలను, హిందుత్వంలో వివాహం యొక్క గొప్పదనం వివరించారు. భార్య, భర్తల దాంపత్యం గురించి దంపతులకు వివరించారు. అనంతరం జంటలకు మంగళ సూత్రాలు, మెట్టలు పంపిణి చేశారు. తదనంతరం వేద మంత్రాలు, వాయిద్యాలతో జంటలకు కళ్యాణ మహోత్సవం జరిపించారు. ప్రతి జంటను అక్షింతల తో ఆశీర్వదించి తలంబ్రాలు చల్లారు. త్రిదండి చిన్నజీయర్ స్వామితో పాటు ముగ్గురు జీయర్లు దంపతులను ఆశీర్వదించారు. 165 మండపాలలో 30 మంది పరివార్లు, వేద పండితులు వివాహ కార్యక్రమ తంతు నిర్వహించారు. కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, చిన్న జీయర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన హనుమాన్ జయంతి

- రామ నామ స్మరణతో మారు మ్రోగిన పిల్లలమర్రి

**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం వైభవంగా హనుమాన్ జయంతి త్రయానిక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ అర్చకులు దరూరి వెంకట రాఘవా చార్యులు ఆంజనేయ స్వామికి 108 కళాశాలతో అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పండ్ల రసాలతో పూలతో విశేష పూజలు నిర్వహించి తదుపరి స్వామి విశేష అలంకరణ చేశారు. భక్తులు రమా నామ స్మరణ చేస్తూ స్వామిని దర్శించుకున్నరు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గవ్వ కేశవ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నామని గురువారం ఉదయం వైభవంగా అష్టోత్తర శత ఘటాభిషేకం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దరూరి సింగరా చార్యులు,రామానుజ చార్యులు, ముడుంభై రఘువరన్ ఆచార్యులు, భక్తులు, పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం పోరాడేదే సీఐటీయూ

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మా ది వెంకటేశ్వర్లు

**సూర్యాపేట, విశాలభారతి:** సీఐటీయూ ఆవిర్భావం నుండి నేటి వరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతరం సీఐటీయు పోరాటాలు చేస్తుందని, అందుకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి నెమ్మా ది వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియూ 54 వ ఆవిర్భవ దినోత్సవాన్ని పునస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో యూనియన్ అధ్యక్షులు యం.రాంబాబు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1970 సంవత్సరంలో ఐక్యత పోరాటం నినాదం తో యూనియన్ ఏర్పాటు జరిగినదని,అనేక పోరాటాలు రూప కల్పనతో కార్మిక వర్గం విజయాలు సాధించిందని అన్నారు. ప్రభుత్వాలు విద్యా, వెద్యం ప్రయివేట్ చేయటం వలన కార్మిక వర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తుల కొరకు ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేయటం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వం దెబ్బ తీస్తుందని అన్నారు. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించటం ప్రభుత్వాలు విఫలమయినాయని విమర్శించారు. హమాలీ, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు, సంక్షేమ బోర్డు కొరకు కార్మికులు పోరాటాలు చేస్తున్నారని, సంక్షేమ బోర్డు సాధన కొరకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు మేకనబోయిన శేఖర్, వి.సాయి కుమార్, సి డబ్ల్యూసి హమాలి వాయకులు బాలరాజ్, శ్యామ్, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు ఓగోటి దశరథ, శివ, మురళి, ప్రభుత్వ అసుపత్రి సెక్యూరిటీ విభాగం నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్1 పరీక్ష పకడ్బంధీగా నిర్వహించాలి

- పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో వచ్చే జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు , అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, అదనపు కలెక్టర్ ఎం. నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9వ తేదీ న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిదంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9745 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశమ్, డి.ఈ. ఓ అశోక్, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దయ్యకి నివాళులర్పించిన పారిజాత నరసింహ గౌడ్

**చిట్యాల, విశాలభారతి:** వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని ఇద్దయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. గురువారం సంతాప సభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ఎమ్మెల్యే ఆదేశానుసారం వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చీమల వీరేశం, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, కాటం సత్తయ్య, గోలి గణేష్, దేశబోయిన మల్లేష్, రూపని సుధాకర్, అంశాల శ్రవణ్ కుమార్,గోలి నరేష్, దొండ యాదయ్య, ఆరూరి శివ ఉమ్మెంతల శివకుమార్ బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్యాపేట, విశాలభారతి:** మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆదిశగా మహిళా సంఘాలకు మెరుగైన శిక్షణలు కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలంలో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తో కలసి సందర్శించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించే లక్ష్యం తో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని, సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాల లో ఒక్కొక్క మహిళా రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల లో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళ పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, సిఈఓ అప్పారావు, డిఈఓ అశోక్, ఎపిడి సురేష్ కుమార్, ఎంపీడీఓ, ఎంపీవో సంజీవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం సీఐటీయూ నిరంతర పోరాటం

**కోదాడ, విశాలభారతి:** మునగాల మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ 55వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ కార్మిక హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు చేస్తూ వారి సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తున్న సంఘం సిఐటియు అని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేట్ విధానాలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులకు నష్టం చేసే విధానాలను అమలు చేయొద్దని కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సంఘం సిఐటియు అని అన్నారు.



ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మిక నాయకులు హమాలీ యూనియన్ జిల్లా నాయకులు మైసయ్య గౌడ్, జానయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఏఎస్ఐపై దాడి అమానుషం

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజు

**భద్రాచలం, విశాలభారతి:** భూర్గంపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న దళిత ఏఎస్ఐని కొట్టి దూషించిన అధికార పార్టీ యువజన నాయకుడు ఆయన అనుచరులను చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో దళితులపై దాడులను అరికట్టటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అధికారం ఉంది కదా అని దాడులు చేస్తే దళిత సంఘాలు చూస్తూ ఉండే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. తక్షణమే అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకొని మరల ఇలాంటివి రాష్ట్రంలో ఎక్కడ పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి భద్రతలు



కాపాడే పోలీసులకే భద్రత లేకపోతే సామాన్య ప్రజలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారని ఆయన అన్నారు.



## ఘనంగా దేవాలయం వార్షికోత్సవం

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ టిపిఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:**అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని u శ్రీ దుర్గా భవాని మాత సహిత నాగలింగేశ్వర దేవాలయం వార్షికోత్సవంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, అమీన్ పూర్ ఎంపీపీ దేవానంద్, జడ్పిటీసి సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, బోయిని బాలమణి బాలరాజు, నవనిత జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి, కవితా శ్రీనివాస్ రెడ్డి,9వ వార్డ్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, 20 వ వార్డ్ కౌన్సిలర్ అనిరుద్ రెడ్డి ,21వ వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చంద్రశేఖర్, దాస్ యాదవ్, తల్లారి కృష్ణ, ఎక్స్ ఎంపీటీసీ అనిల్, దుద్దల సత్తి, సత్యనారాయణ, గుడి స్థల దాత శ్రీమతి, శ్రీ ఎం విమల భాస్కర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు, మున్సిపల్ ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎల్ ఓసి అందచేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీకి చెందిన తనుజ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసి నీ తనూజ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభా పురస్కారాలు ప్రదానోత్సవం

* జిల్లాలో 36 ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత
* విద్యార్థులను సన్మానించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ప్రతి విద్యార్థిని, విద్యార్థుల జీవితంలో పదవ తరగతి మైలురాయి వంటిందని, విద్యార్థులు సాధించిన విజయంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలన్ సమీకృత కార్యాలయాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారాలు 2024 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 50 వేల 807 మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడం జరిగిందని అందులో 46 వేల 245 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. 36 ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, 10/10 గ్రేడ్ పాయింట్స్ ను 50 మంది విద్యార్థిని విద్యార్థులు సాధించడం జరిగిందని తెలిపారు. 82.22 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము 10/10 గ్రేడ్ పాయింట్స్ ను సాధించిన విద్యార్థుల సంఖ్య పెరిగిందని, వంద శాతం ఉత్తీర్ణత సాధించిన స్కూల్స్ సంఖ్య పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాభినందనలు తెలియ చేశారు. విజయాన్ని మరింత మధురంగా మలుచుకోవాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్స్ కష్టపడితేనే ఈ విజయం సాధ్యమైందని, విద్యార్థిని విద్యార్థుల జీవితానికి మనం ఒక రూపాన్ని ఇచ్చుకోగలుగుతున్నామని అన్నారు. మీరు గొప్పగా ఆలోచించాలని, మీ స్థాయిలో ఉన్నవారికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ విజయం మీలో కచ్చితంగా ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, నేను సాధించగలను, దూరంగా లక్ష్యాన్ని నిర్దేశించుకోగలను అనే విశ్వాసం మీ అందరిలో వస్తుందని అన్నారు. మీరు చేరుకున్న స్థాయిని పదిలపరుచుకోవాలని, మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. మీ ఇంటి పరిస్థితులు ఎలా ఉన్న, చదువుకోవడానికి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నారని, మీరు ఇంత కంటే గొప్ప విజయాలు సాధిస్తారని తెలిపారు.. మనం ఎంచుకున్న లక్ష్యాన్ని ఇష్టంతో కష్టపడితేనే విజయం సాధిస్తారని అన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా పదవ తరగతిలో 10/10 సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు, సబ్జెక్టు రిసోర్స్ ఉపాధ్యాయులకు, కోఆర్డినేషన్ టీం కు పురస్కారాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## టీజీ ఓలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరి బరిలో కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బరిలో తెలంగాణ హకీ ఆద్యక్షుడు, చందానగర్ నివాసి కొండ విజయ్ కుమార్ ఉన్నారు. ఫతేమైదాన్ తెలంగాణ ఓలింపిక్ భవన్ లో ఏన్నికల అధికారికి ఈ మేరకు కొండ విజయ్ కుమార్ నామినేషన్ ను అందచేసారు. జూన్ 9న తెలంగాణ ఓలింపిక్ భవన్ లో ఏన్నికల జరగనున్నాయి. మాజీ ఏంపి జితేందర్ రెడ్డి ఆద్యక్షుడుగా పోటి చేస్తున్న ప్యానల్ నుండి పోటి చేస్తున్నట్లు కొండ విజయ్ పేర్కొన్నారు. తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా తనకు అవకాశం వస్తే



తెలంగాణ రాష్టంలో క్రీడల అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తానని తెలంగాణ హకీ అధ్యక్షుడు కొండ విజయ్ తెలిపారు.

## గ్రూప్ 1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు..

- జూన్1న మధ్యాహ్నం 2 గంటల నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్
- అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు వేసుకొని రావాలి
- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి విశాల భారతి:**జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం ఐ.డి. ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ సన్నద్ధత పై అధికారులతో వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించారు. వనపర్తి జిల్లాలో 4843 మంది అభ్యర్థులు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయనున్నారు. ఇందుకు 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ టీవీ కెమెరాలు పెట్టాలని సూచించారు. 144 సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాల మూసివేత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించడం జరగదన్నారు. బయో మెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగుతుందని అభ్యర్థులు ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకురావడానికి అనుమతి లేదని పరీక్ష కేంద్రంలో అనుమతించబడదని తెలియజేశారు. అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు వేసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రం వివరాలు లేదా విద్యార్థుల సందేహాలు, సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 8,9 తేదీల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హెల్ప్ డెస్క్ నెంబరు 08545233525 కు ఫోన్ చేసి సమాచారం తీసుకోవచ్చని తెలిపారు. పోలీస్ నోడల్ అధికారి డిఎస్పీ కృష్ణ కిషోర్, రీజినల్ కోర్డినేటర్ కే. చంద్రశేఖర్, తహసిల్దార్ కిషన్ నాయక్ వెబ్ ఎక్స్ ద్వారా ఇతర జిల్లా అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## పని చెయ్యించుకొని జీతాలు ఇవ్వరా..?

**కురవీ,విశాలభారతి:** నేరడ గ్రామ పంచాయితీ సిబ్బందికి గత పది నెలలుగా జీతాలు రావడం లేదని, ఉద్యోగులు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మొత్తం పదకొండు మంది ఉద్యోగులు అందులో ఆరు మల్టీ పర్పస్ ఉద్యోగులకు ఒక్కొక్కరి జీతం 9500 రూపాయలు, ఎం.ఎన్.ఆర్ డైలి లేబర్ కింద ఐదుగురు ఉద్యోగులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలతో చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, గత మూడు రోజుల క్రితం ఎంపీడీవో, ఎంపీవో, కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్, నేరడ గ్రామంలో ఓ నర్సరీని పరిశీలించుటకు వచ్చిన సమయంలో పై ఉన్నతాధికారులను మా జీతాలు ఇప్పించండి అంటూ ఉన్నతాధికారులను వేడుకోగా అసలు మిమ్ములను ఉద్యోగంలో ఎలా ఎవరూ చేర్చుకున్నారో వారినే అడుక్కొండి లేదంటే ఉద్యోగం మానేయండి అని చెప్పడంతో ఏం చేయాలో అర్థం కాక ఈ రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శ

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్

**వనపర్తి విశాల భారతి:** మృతుని కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 19 వార్డుకు చెందిన ఆవుల చంద్రయ్య మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని వార్డు కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇచ్చారు. వెంటనే కాంగ్రెస్ నాయకులు చిర్ల విజయ చందర్, లక్కాకుల సతీష్ మృతుని ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. మచిలీ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, ద్యారపోగు వెంకటేష్, జయానంద్, తిరుపతయ్య, రవి యాదవ్, గోపి కృష్ణసాగర్, శశాంక్ సాగర్, పలువురు ఉన్నారు.



## ఫిక్స్డ్ వేతనం కోసం ఉద్యమించాలి

**వనపర్తి, విశాల భారతి** ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, లేనియెడల ఉద్యమించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఇందిర అధ్యక్షతన తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు నేటికీ ఫిక్స్డ్ వేతనం లేదని ఫిక్స్డ్ వేతనం కోసం ఉద్యమించాలని అన్నారు. ఆశ వర్కర్స్ కు నష్టం కలిగించే ఉద్యోగాలను ఇబ్బంది పెట్టే సమస్యలు సృష్టించి ఆశ వర్కర్స్ కు ఎగ్జామ్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం తగదని, అధికారులు ఎగ్జామ్ రాయగలిగినట్లు రాయండి అని ఒత్తిడి చేయడం సరైనది కాదని, చదువుతో సంబంధం లేకుండా కూడా కొంతమంది ఆశ వర్కర్లు ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారని ఆశ వర్కర్లు ఒకవైపు పనిబారంతో ఇబ్బంది పడుతుంటే రిటైర్మెంట్ అయ్యే వయసులో పరీక్ష పెడతా మనడం సరైన కాదన్నారు. ఎగ్జాము వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పల్స్ పోలియో , లెప్రసి తదితర పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ . బుచ్చమ్మ ,జిల్లా కార్యదర్శి కే. సునీత మాట్లాడుతూ... తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయాలను మే 31న డిఎం &హెచ్.ఓ కు వినతిపత్రం ఇవ్వాలని, జూన్ 1న పీ. హెచ్. సి లలో మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని ,జూన్ 13న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేయాలని సంఘం పిలుపునిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమాలను ఆశ వర్కర్స్ అందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 15 పీ.హెచ్ సీల నాయకులు బాలకిష్ట మ్మ,భాగ్యమ్మ, పార్వతమ్మ, శ్యామల, జ్యోతి ,సత్యమ్మ, జులేఖ బీ , అలివేల తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరం పై దాడి

**ఆర్మూర్, విశాల భారతి**

ఆర్మూర్ పట్టణ శివారులోని పెర్కిట్ గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్ లో పేకాట స్థావరం పై గురువారం సాయంత్రం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 11 మంది ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.94 వేల నగదు ను స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుల్లను ఆర్మూర్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## చిన్నారిని హత్య చేసిన కసాయి తండ్రి

- నాలుగేళ్ల కూతురిని హతమార్చడంతో ఉలిక్కిపడ్డ గ్రామస్తులు

**ఆర్మూర్, విశాల భారతి.** అభం శుభం తెలియని చిన్నారిని గొంతు నిలిమి దారుణంగా కసాయి తండ్రి హత్య చేశాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండలం ధర్మోరా గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ సతీష్ కుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మోరా గ్రామానికి చెందిన ఈర్నాల అరుణ్ గత ఏడాది నిజామాబాద్ కు చెందిన సునీతను రెండో వివాహం చేసుకున్నాడు. అరుణ్ కు మొదటి భార్య పావని ఉంది. రెండో భార్య సునీతకు తన మొదటి భర్తకు జన్మించిన లక్కీ (4) అనే చిన్నారి ఉంది. అరుణ్ వివాహం చేసుకునే సమయంలో సునీతతో పాటు చిన్నారి లక్కీని కూడా తీసుకువెళ్లాడు. మొదటి భర్తకు పుట్టిన పాప ఉండవద్దని అరుణ్ తరచు సునీతతో గొడవ చేసుకునేవాడు. కొన్ని రోజుల క్రితం లక్కీని తీవ్రంగా కొట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో బుధవారం రెండో భార్య సునీత తన కూతుర్ని చూడాలని భర్త అరుణ్ కు తెలిపింది. అందుకు అరుణ్ వాళ్ళ అక్కలతో కలిసి నిజామాబాద్ నుండి ధర్మోరకి వెళ్ళాడు. చిన్నారి లక్కీ నిద్రిస్తున్న సమయంలో తల్లి సునీత స్నానానికి వెళ్లింది. ఈ క్రమంలో అరుణ్ వాళ్ల అక్కల సహాయంతో నిద్రిస్తున్న కూతురు గొంతును నులిమి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. తల్లి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. చిన్నారి లక్కీని కసాయి తండ్రి హతమార్చడంతో ధర్మరో గ్రామంలో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.





## దశాబ్ది వేడుకలను విజయవంతం చేద్దాం

- ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి.



**మేడిపల్లి,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తున్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి తెలిపారు.మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్ సూచనల మేరకు వేడుకల నిర్వహణపై ఈరోజు బీఆర్ఎస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షకార్యదర్శులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ ఎస్ అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు శాంతియుతంగా పోరాటంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగినటువంటి ఉద్యమ ప్రస్థానమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకంపై జరి గిన ఉద్యమం తెలంగాణ ఉద్యమం అని, అనేక అపవాదులు, అవమానాలు గురైనా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తప్ప ఈ ప్రాంతానికి విముక్తి లేదని, అభివృద్ధి సాధించదని కేసీఆర్ పట్టుదలతో తెలంగాణ నినాదాన్ని తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే కాళేశ్వరం లాంటి బహుళార్థక నిర్మాణం జరిగేది కాదని, తెలంగాణలో 24గంటల కరెంటు వాడినం అంటే తెలంగాణ ఉద్యమ విజయమన్నారు. రైతాంగం మూడు కోట్ల 20లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం పండించామంటే తెలంగాణ ఉద్యమేమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తు న్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ముగింపు వేడుకలు జూన్ 1వ తేదీ నాడు గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్దగల అమరజ్యోతి వరకు సాయంత్రం 7గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, రాష్ట్ర సాధనలో ప్రాణాలు త్యాగం చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి ఘననివాళి అర్పిస్తారన్నారు. తెలంగాణ ఆవిర్భావ జూన్ 2న ముగింపు వేడుకల సభను తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలలో అనాథ శరణాలయాలలో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. జూన్ 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకలు నిర్వహించి పార్టీ జెండాను, జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారని వివరించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి,మల్లం వెంకటేష్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




# భజే వాయు వేగం తప్పకుండా ప్రేక్షకుల్ని అలరిస్తుంది

హీరో : శర్వానంద్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు. పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సెన్సార్ నుంచి యూఏ సర్టిఫికెట్ పొంది రేపు వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది "భజే వాయు వేగం" సినిమా. ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో శర్వానంద్ మాట్లాడుతూ "భజే వాయు వేగం" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు నేను గెస్ట్ గా రాలేదు. యూవీ ఫ్యామిలీ మెంబర్ లా వచ్చా. యూవీ లో ఎవరైనా ఒక సినిమా చేస్తే వాళ్ల ఫ్యామిలీ మెంబర్ లా మారిపోతారు. ఈ వేదిక మీదున్న చాలా మందితో నేను వర్క్ చేశాను. "భజే వాయు వేగం" టీమ్ లో ఉన్న వాళ్లతో కూడా రన్ రాజా రన్ కు వర్క్ చేశాను. ఈ సినిమాకు హీరో డైరెక్టర్ ప్రశాంత్ అని చెప్పాలి. ప్రశాంత్ ఎప్పుడూ మాస్ మాస్ అనే తిరిగేవాడు. అవే కథలు రాసేవాడు. సుజీత్ ఎంటర్ టైన్ మెంట్ సైడ్ ఆలోచించేవాడు. నేను అప్పుడే అనుకున్నా ప్రశాంత్ మంచి డైరెక్టర్ అవుతాడని. "భజే వాయు వేగం" ఖచ్చితంగా మంచి సినిమా అవుతుంది. ప్రశాంత్, యూవీ వాళ్లు చాలా నమ్మకంతో ఈ సినిమా చేశారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలి. ఇప్పుడు కార్తికేయ ఎమోషనల్ గా చెప్పిన డౌట్స్ నాకు ఐదేళ్ల క్రితం వచ్చాయి. కార్తికేయ ఆల్ రౌండర్. మీరు ఎలాంటి డౌట్స్ పెట్టుకోవద్దు. కష్టపడి పనిచేద్దాం. గెలుపును ఎవరూ ఆపలేరు. నేను అలాగే ఇరవై ఏళ్లు ఇండస్ట్రీలో ఉన్నా. రేపు "భజే వాయు వేగం" థియేటర్స్ లోకి వస్తోంది. ఎవర్నీ డిజప్పాయింట్ చేయలేదు. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

# 'తమ్ముడు' భారీ యాక్షన్ షెడ్యూల్

ఎంసీఏ, వకీల్ సాబ్ సినిమాలతో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు శ్రీరామ్ వేణు. ఆయన ప్రస్తుతం నితిన్ హీరోగా తమ్ముడు సినిమాను రూపొందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ప్రేక్షకుల పల్స్ తెలిసిన డైరెక్టర్ గా అన్ని కమర్షియల్ అంశాలతో తమ్ముడు చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు శ్రీరామ్ వేణు. యాక్షన్ డ్రామాగా రాబోతున్న తమ్ముడు సినిమా కోసం డైరెక్టర్ శ్రీరామ్ వేణు స్పెషల్ గా యాక్షన్ సీక్వెన్సులు డిజైన్ చేయిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో కోటి రూపాయలతో నిర్మించిన స్పెషల్ సెట్ లో నితిన్ కాకుండా మిగతా ఆర్టిస్టులతో 7 రోజుల పాటు ఫైట్ సీక్వెన్సులు తెరకెక్కించబోతున్నారు. ఈ ఫైట్ సీక్వెన్స్ ను కేజీఎఫ్ 1, కాంతార చిత్రాల ఫైట్ మాస్టర్ విక్రమ్ మోర్ రూపొందిస్తున్నారు. తమ్ముడు కథలో హీరోతో పాటు మిగతా కాస్టింగ్ కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుందని తెలుస్తోంది. నితిన్ తో పాటు కీ ఆర్టిస్టులతో ఇప్పటికే 8 కోట్ల రూపాయల బడ్జెట్ తో భారీ యాక్షన్ షెడ్యూల్ ఆర్ ఎఫ్ సీలో చేశారు. అంతకుముందు మారేడుమిల్లిలో ఒక యాక్షన్ షెడ్యూల్ జరిగింది. ఈ మూడు యాక్షన్ సీక్వెన్సులు తమ్ముడు సినిమాలో హైలైట్ కాబోతున్నాయి. ఈ చిత్రంలో వర్ష బొల్లమ్మ, లయ, మలయాళ నటి స్వస్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# సెప్టెంబర్ 27న లక్కీ భాస్కర్



ప్రఖ్యాత నటుడు, మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్‌ను ప్రారంభించిన దుల్కర్ సల్మాన్ అనతి కాలంలోనే తన ప్రత్యేకతను చాటుకొని, వివిధ భాషల ప్రేక్షకుల మనసు గెలుచుకొని తనకంటూ ప్రత్యేకమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. మలయాళ చిత్ర సీమకే పరిమితం కాకుండా పాన్ ఇండియా నటుడిగా ఎదిగారు. తన వ్యక్తిత్వం, అణుకువతో కూడిన నటనా నైపుణ్యాలతో దుల్కర్ మలయాళం, తెలుగు, తమిళం అలాగే హిందీ భాషలలో అత్యంత డిమాండ్ ఉన్న నటులలో ఒకరిగా మారారు. ఇప్పుడు దుల్కర్ "లక్కీ భాస్కర్" అనే సాధారణ మనిషికి చెందిన అసాధారణ కథతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతున్నారు. ఈ "లక్కీ భాస్కర్" సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుండి, మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లను విడుదల చేస్తూనే ఉన్నారు. ఇక తాజాగా "లక్కీ భాస్కర్" చిత్రం సెప్టెంబర్ 27, 2024న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు నిర్మాతలు.



# చిట్టిపొట్టి దుస్తుల్లో ప్రగ్యా దుమారం!

ప్రగ్యా జైశ్వాల్ ఇన్ స్టా సంచలనాల పరిచయంతో పనేముంది. చిట్టిపొట్టి దుస్తుల్లో మంటలు రేపిన సందర్భాలెన్నో. ఫ్యాషన్ వరల్డ్ లో తనకంటూ ఓ స్పెషల్ ఐడెంటిటీని దక్కించుకుంది. చేతిలో సినిమాలు లేకపోయినా ఇంకా కాంపిటీషన్ లో ఉంది అంటే? అందుకు కారణం ప్రగ్యా లో ఆ రకమైన అప్పిరియన్స్ అనడంలో డౌట్ లేదు. సందర్భాన్ని బట్టి చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. డిజైనర్ దుస్తుల్లో అగ్గిరాజేస్తుంది. బికినీ..టూపీస్.. థై ఎలివేషన్స్ లతో మంటలు పుట్టిస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా స్కిన్ షోతో సెగలు పుట్టించే పని పెట్టుకుంది. వైట్ కలర్ బ్లౌజ్ పై జీన్స్ నిక్కరు ధరించి ప్రగ్యాలో వేడిని ఆవిష్కరించింది. అమ్మడి థై ఎలివేషన్ పీక్స్ లో ఉంది. టాప్ టూ బాటమ్ ప్రగ్యాలో బ్యూటీ ఓరేంజ్ లో హైలైట్ అవుతుంది. ముఖంలో చిరునవ్వులు చిందిస్తూ అంతే ఆహ్లాదాన్ని పంచుతుంది. ఎర్రని పెదాలు...అందమైెళ పళ్లు వరుస...కాళ్లకు ఐటెక్స్ ...అందమైన కురులు ప్రగ్యాని మరింత అందంగా హైలైట్ చేస్తున్నాయి. స్కిన్ టోన్ గురించైతే చెప్పేదేముంది. పాల నురుగుల సౌందర్యంతో ఆహా అనిపిస్తుంది. మునుపటి కంటే మరింత సౌందర్యవంతంగా హైలైట్ అవుతుంది. వయసు 36 దాటినా 26 బ్యూటీలా మెరిసిపోతుంది. ప్రగ్య కూడా మంచి ఫిట్ నెస్ ఫ్రీక్. చక్కని డైట్ ఫాలో అవుతుంది. అందుకే ఇంత అందంగా హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రగ్యా లో బ్యూటీని ఫ్యాన్స్ అంతే ఆస్వాదిస్తున్నారు. అమ్మడి నుంచి ఎలాంటి ఫోటోలు లీకైనా అభిమానులకు పండగే కదా. ఇక ప్రగ్యాజైశ్వాల్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు..హిందీ..తమిళ్ లో సినిమాలు చేసినా ఎక్కడా నిలదొక్కుకోలేకపోయింది. ఈ రెండు భాషలకంటే బెటర్ గా తెలుగులోనే సినిమాలు చేసింది. ఈ మధ్యనే తన తొమ్మిదేళ్ల క్రితం నాటి కల నిజమయ్యే మరో అవకాశం అందుకుంది. అక్షయ్ కుమార్ ..తాప్సీ ..వాణీ కపూర్ నటిస్తోన్న `ఖేల్ ఖేల్ మే` చిత్రంలో ప్రగ్యా అవకాశం అందుకుంది. ఇందులో అమ్మడు ఓ కీలక పాత్ర పోషిస్తుంది.

# అందాల తెలుగమ్మాయి చీర కట్టు

టాలీవుడ్ లో తెలుగు అమ్మాయిలకు ఛాన్స్ లు రావడమే గగనంగా పరిస్థితి ఉంది. ఇలాంటి సమయంలో ఈషా రెబ్బ వంటి కొందరు హీరోయిన్స్ అవకాశాలు దక్కించుకుంటూ బిజీగా ఉన్నారు. స్టార్ హీరోలకు జోడీగా ఇప్పటి వరకు నటించకున్నా కూడా వరుసగా మీడియం రేంజ్ సినిమాల్లో చేస్తుంది. తెలుగు అమ్మాయి అయినా కూడా పేరు మరియు ఆమె అందం ఇంకా సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలు మరియు వీడియోలు ఉత్తరాది ముద్దుగుమ్మ అయ్యి ఉంటుంది అనే ఫీల్ ను కలిగిస్తుంది. తెలుగు అమ్మాయిల్లో తానే టాప్ అంటూ ఎప్పటికప్పుడు తన అందాల ఫోటో షూట్స్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తూ అనిపించుకుంటూ ఉంటుంది. A తాజాగా మరోసారి అందరి చూపును తన వైపుకు తిప్పకోవడం మాత్రమే కాకుండా, అందరూ కూడా అలా చూస్తూ ఉండి పోయే విధంగా చేసిన ముద్దుగుమ్మ ఈషా రెబ్బ. చీర కట్టు లో వావ్ అనిపించేంత అందం ఈ అమ్మడి సొంతం అంటూ అంతా కూడా కితాబిస్తున్నారు. సింపుల్ అండ్ సూపర్ చీర కట్టు లో క్లీ వేజ్ షో తో అందాలను చూపించి చూపించకుండా ఊరిస్తున్న ఈషా రెబ్బ కవ్వించే ఫోజ్ లకు నెటిజన్స్ యొక్క గుండె జారి పోతుంది. ఈ స్థాయి అందాల ఆరబోతకు ఎంతటి వారు అయినా కూడా పడిపోవాల్సిందే కదా. ఈ చీర కట్టు ఈషా ను ఎంత చూసినా తనివి తీరడం లేదని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవాలని నెటిజన్స్ కోరుకుంటున్నారు. మరి ఫిల్మ్ మేకర్స్ ఆ దిశగా ఏమైనా ప్రయత్నిస్తారా అనేది చూడాలి.





# హరోం హర పవర్ ఫుల్ ట్రైలర్ లాంచ్

విభిన్న కథలని ఎంచుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకుంటున్న హీరో సుధీర్ బాబు తన అప్ కమింగ్ మూవీ 'హరోం హర'లో మరొక కొత్త ప్రయత్నం చేస్తున్నారు. ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసిన మేకర్స్, సూపర్ స్టార్ కృష్ణ జయంతి (మే 31) సందర్భంగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ ని లాంచ్ చేశారు. ట్రైలర్ గురించి సూపర్ స్టార్ మహేష్ బాబు తన సోషల్ మీడియా ద్వారా మాట్లాడుతూ.. హరోం హర స్క్రీన్ పైకి ఏం తీసుకువస్తుందో చూడాలని ఎదురు చూస్తున్నాను! ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది! సుధీర్‌బాబు అండ్ టీమ్ కు శుభాకాంక్షలు' తెలియజేశారు. బ్లాక్ బస్టర్స్ డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, సంపత్ నంది ముఖ్య అతిథులుగా హాజరైన ట్రైలర్ లాంచ్ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ట్రైలర్ ప్రారంభం నుంచి చివరి వరకు అద్భుతంగా వుంది. జ్ఞానసాగర్ ద్వారక యూనిక్ సబ్జెక్ట్‌ని ఎంచుకున్నారు. గన్ మేకింగ్ కాన్సెప్ట్ టాలీవుడ్ కి కొత్త. ఆయన రైటింగ్ ఎంత గొప్పదో ఆయన దర్శకత్వం కూడా అంతే అద్భుతంగా వుంది. డైలాగ్స్ కూడా పవర్ ఫుల్ గా ఉన్నాయి. సుధీర్ బాబు తన పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచాడు. కుప్పం యాసలో, డైలాగ్ డెలివరీ, పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ బిగ్గెస్ట్ అసెట్స్. సునీల్‌కు మంచి పాత్ర లభించింది. అతని ప్రెజెన్స్ గ్రేట్ వాల్యు ని యాడ్ చేసింది. నిర్మాత సుమంత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకు విచ్చేసిన అతిథులందరికీ ధన్యవాదాలు. చేతన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో మ్యూజిక్ మరో స్థాయిలో వుంటుంది. ఈ సినిమా కోసం రెండేళ్ళు పాటు చాలా హార్డ్ వర్క్ చేశారు సుధీర్ బాబు గారు. ఈ సినిమా చూసిన తర్వాత బిఫోర్ హరోం హర, ఆఫ్టర్ హరోం హర అంటారు. ఖచ్చితంగా సినిమా అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది' అన్నారు. చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

# 'మనమే' నుంచి సాంగ్ రిలీజ్



రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో శర్వానంద్ 'మనమే' మేకర్స్ ప్రమోషన్స్ డోస్ పెంచారు. మ్యూజికల్ ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. మొదటి రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్స్ అయ్యాయి. ఈ రోజు మేకర్స్ మూడవ సింగిల్ టప్పా టప్పా పాట ని విడుదల చేశారు ఈ పాటను ఈ సంవత్సరం పెళ్లి పాటగా ప్రమోట్ చేస్తున్నారు, ఈ అందమైన పాటను విని, కలర్ విజువల్స్ చూసిన తర్వాత అందరూ దీనిని అంగీకరిస్తున్నారు. హేషామ్ అబ్దుల్ వహాబ్ అందరూ ఎంజాయ్ చేసే పర్ఫెక్ట్ వెడ్డింగ్ సాంగ్ ని అందించారు. ప్రోగ్రామింగ్, ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా ఉన్నాయి. రామ్ మిరియాల, హేశం తమ వోకల్స్ తో మెస్మరైజ్ చేయగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం గుర్తుండిపోతుంది. శర్వానంద్ ఈ పాటలో లైవ్లీగా కనిపించారు. అతని స్టైలింగ్, డ్యాన్స్ అలరించాయి. పాటలో గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ చేస్తూ కనిపించారు. ఇందులో కృతి శెట్టి, కిడ్ విక్రమ్ ఆదిత్య కూడా కనిపిస్తారు. శివ కందుకూరి, అయేషా ఖాన్ పెళ్లి జంటగా కనిపించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్ లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.